VISALAANDHRA VIJAYAWADA Phone No 376

6 పేజీలు 6 నయాపైసలు రిజిష్టర్డు నెం. 193

700373

విశాలాంధ్ర

7 సంపుటి] విజయవాడ • 18 జనవరి 1959 • ఆదివారం [సంచిక 297

ఐక్ - మికోయాన్ భేటీ

వాషింగ్టన్, జనవరి 17

అమెరికా అధ్యక్షుడు ఐసెన్ హోవర్ తో సోవియట్ నాయకుడు మికోయాన్ నేటి ఉదయం (భారత కాలమానం ప్రకారం నేటిరాత్రి పదున్నరకు) బెర్లిన్ సమస్యపై సంభాషించనున్నారు

అంచనాలు తప్పిన అమెరికన్ రాకెట్

వాషింగ్టన్, జనవరి 17

6 వేల మైళ్ళు ప్రయాణం చేయగలదన్న ఆత్మవిశ్వాసంతో అమెరికన్లు ప్రయోగించిన ఖండాంతర రాకెట్ 200 మైళ్ళు మాత్రం ఆకాశంలో ప్రయాణంచేసి, భూమి మీద తప్పుగా కూలిపోయింది దీని బరువు 120 టన్నులు ఖండాంతర రాకెట్లు ప్రయోగించటానికి అమెరికన్లు జరిపిన విఫలప్రయత్నాలలో యిది మూడోది

స్వరాష్ట్రాన్ని సాధించుకొన్న ఆంధ్రులకు టిటో అభినందన

హైద్రాబాదులో యుగోస్లావియా అధ్యక్షునికి ఘనమైన పౌర సన్మానం

ప్రపంచ శాంతికై భారత ప్రభుత్వం చేస్తున్న కృషికి టిటో ప్రశంస

['విశాలాంధ్ర' విలేఖరి]

హైద్రాబాదు, జనవరి 16

"స్వతంత్రభారత రిపబ్లిక్ అవతరించింది కనుకనే ఈ రాష్ట్ర ప్రజలు తమ చిరకాల వాంఛితమైన ఆంధ్రప్రదేశ్ ను సాధించుకొనగలిగారని మనకందరికీ తెలుసును ఇప్పుడు వారంతా తమ దేశాభివృద్ధికి తమశక్తి యుక్తులన్నింటినీ వినియోగించవచ్చును" అని యుగోస్లావియా అధ్యక్షుడు మార్షల్ టిటో నేడు హైద్రాబాదు సికింద్రాబాదు పౌరులు చేసిన సన్మానానికి జవాబుగా చెప్పారు

నిజాం కాలేజి మైదానంలో నేటి సాయంత్రం హైద్రాబాదు, సికింద్రాబాదు మున్సిపల్ కార్పొరేషన్లవారు మార్షల్ టిటోకు సన్మానం చేశారు మార్షల్ టిటో అక్కడికి రాగానే 30 వేలమంది పౌరసమూహాల మధ్య ఉభయనగరాల మేయర్లు ఆయనకు స్వాగతం యిచ్చారు టిటో వందలాది ఉత్సాహంతో [illegible] స్వాగతాలనుస్వీకరించారు గవర్నరు శ్రీ భీమసేన్ సచార్, ముఖ్యమంత్రి ఇతరమంత్రులూ, పుర ప్రముఖులూ ఈ సన్మానోత్సవానికి హాజరయ్యారు.

హైద్రాబాదు మేయరు శ్రీ కృష్ణస్వామి ముదిరాజ్ హిందీలోను సికింద్రాబాదు మేయరు శ్రీ నారాయణస్వామిగారు తెలుగులోను సన్మానపత్రాలను చదువగా మార్షల్ టిటో వాటికి ఇంగ్లీషులో జవాబిచ్చారు.

మార్షల్ టిటో ఇలాజవాబిచ్చారు:

ఉన్నతి లక్ష్యం, ప్రపంచ శాంతి కోసం కృషి, అర్థిక సాంఘిక జాతి విషయాల్లో [illegible] అన్ని దేశాలవారి మధ్య సహకార సాధనకు యత్నం - ఇవి భారత, యుగోస్లావియా దేశాలను కలుపుతున్నాయి అంతర్జాతీయ ఉద్రిక్తతను తొలగించడంలో మీ దేశం చేస్తున్న కృషిని ముఖ్యంగా మీ ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ చేస్తున్న కృషిని యుగోస్లావ్ ప్రజలు మెచ్చుకుంటున్నారు అలాగే అంతర్జాతీయ సమస్యల పరిష్కారానికి అనుకూలాల పోటీనివారణకు మీరు చేస్తున్న కృషినికూడా గౌరవిస్తున్నారు ఈ శాంతిసమరంలో యుగోస్లావ్ ప్రజలు భారతీయులకు నమ్మిన స్నేహితులుగా వుండగలరని మీకు హామీయిస్తున్నాను

మీ నగరచరిత్ర మాకు తెలుసును భారత ప్రజల చరిత్రలాగే దానికి ఎంతో అభ్యుదయాలూ విజయ దురాక్రమణా వున్నాయి మీ నగరంలో ప్రాచీన సంస్కృతికి చిహ్నంగా దక్కన్ చరిత్రలో వీరపోరాటాలకు అవశేషాలుగా నిలిచివున్న అనేక ప్రాచీన కట్టడాలను మేం చూడబోతున్నాం స్వతంత్రభారత రిపబ్లిక్ అవతరణవల్లనే మీ చిరవాంఛితమైన ఆంధ్రప్రదేశ్ అవతరణ సాధ్యమైందని కూడా మాకు తెలుసు ఇప్పుడు మీరు మీ శక్తి యుక్తి అన్నింటిని మీ దేశాభివృద్ధికి వినియోగించవచ్చును

ఉభయ నగరాల మేయర్లు ఇచ్చిన సన్మానపత్రంలో యిలా వుంది

మీలో సైనికవ్యూహ దక్షతాలూ ఉత్తమ రాజకీయవేత్త బుద్ధి వైశద్యమూ ఉన్నాయి ఈ లక్షణాలే రెండు ప్రపంచయుద్ధాలలో అనేక ఒడుదుడుకులలోనైన యుగోస్లావియాను ఏకీకృతం చేయగలిగాయి.

అంతర్జాతీయ శాంతికోసం మరియు సమ్మిళనానికోసం నిర్విరామంగా భారత యుగోస్లావియాలు పోరాడుతున్నాయంటే దానికి కారణం ఉభయదేశ నాయకుల అభిప్రాయాల్లో స్పష్టమైన ఏకీభావముండటమే చెప్పాలి

అందుకని మీరు యుద్ధకాలంలోను, శాంతికాలంలోను చూపిన ఉదాత్తత చిహ్నంగా మీకు యుగోస్లావియాలోనేగాక ఉన్నతమైన ప్రజావీర విశ్వాసాన్ని అనేక అంతర్జాతీయ గౌరవాలను ఒసంగడం చాలా సముచితంగా వుంది

ఉభయ నగరాల మేయర్లూ మార్షల్ టిటోకు నిర్మల [illegible] ఒక చక్కని కొయ్యపెట్టెను బహూకరించారు

గవర్నరువిందు

హైద్రాబాద్, జనవరి 16

యుగోస్లావ్ అధ్యక్షుడు మార్షల్ టిటోకు నేటిరాత్రి ఆంధ్ర గవర్నరు శ్రీ భీమసేన్ సచార్ విందు ఇచ్చారు ఆ విందు సందర్భంలో మార్షల్ టిటో యుగోస్లావ్ భాషలో ప్రసంగిస్తూ హైద్రాబాద్ పౌరులుచూపిన మైత్రికి తన కృతజ్ఞతలను తెల్పినారు

యూనివర్సిటీలో మార్షల్ టిటో

హైద్రాబాద్, జనవరి 17

యుగోస్లావ్ అధ్యక్షుడు మార్షల్ టిటో నేడు ఉస్మానియా యూనివర్సిటీ సందర్శించి విద్యార్థుల సమావేశంలో ప్రసంగించారు.

ఆయన కేవలం అయిదు నిమిషాలు మాత్రమే ప్రసంగించడంవల్ల చాలా మందికి ఆశాభంగం కలిగింది.

నగరంలోని విద్యార్థులకు నేడు సెలవు విద్యార్థుల కొరకు ప్రత్యేకంగా 50 బస్సులు వేశారు విద్యార్థులు వేల సంఖ్యలో వచ్చారు. వారికి లౌడుస్పీకరు ఏర్పాట్లు సరిగా చేయలేదు ఇదికూడా విద్యార్థులకు చాలా ఆశాభంగంకలిగించింది (ప ప)

ఉపాధ్యాయుల జీతాలు

హైద్రాబాద్, జనవరి 17

ఉపాధ్యాయుల విద్యార్హతలతో నిమిత్తంలేకుండా కనీస మూలవేతనం 45 రూపాయలుండాలని కోరుతూ ప్రభుత్వ ఉపాధ్యాయ సంఘంవారు నిన్న ముఖ్యమంత్రికి ఒక విజ్ఞాపన సమర్పించారు

వేతనాల సంఘంవారు ఈ సమస్యను శాస్త్రీయ దృష్టితో చూడలేకపోయారనీ, అందుకని ప్రభుత్వం మరొక వేతనాల సంఘాన్ని నియమించాలని కోరారు

వేతనాల సంఘంవారు ఇప్పుడు చేసిన సిఫార్సులను తాత్కాలిక సిఫార్సులుగా తీసుకోవాలని వారు కోరుతున్నారు. (ప ప)

రిక్షా కార్మికులపై ప్రభుత్వ దమననీతి

ఆంధ్ర కార్మిక నాయకుడు శ్రీ కె. ఎల్. నరసింహంగారి ఖండన

విజయవాడ, జనవరి 17

రిక్షా కార్మిక సమ్మె సందర్భంలో ప్రభుత్వం అవలంబిస్తున్న దమననీతిని తీవ్రంగా ఖండిస్తూ ఆంధ్ర ప్రదేశ్ ట్రేడ్ యూనియన్ కాంగ్రెసు ప్రధాన కార్యదర్శి పార్లమెంటు సభ్యుడు అయిన శ్రీ కె ఎల్. నరసింహంగారు నేడొక ప్రకటన చేశారు ఇట్టి కార్మిక వ్యతిరేక నిర్బంధ విధానాన్ని ఖండించవలసిందిగా ఆయన రాష్ట్రంలోని కార్మిక సంఘాలకు, ప్రజా సంఘాలకు విజ్ఞప్తి చేశారు

శ్రీ కె ఎల్ నరసింహంగారి ప్రకటనలో ఇలా వుంది

విజయవాడలోని 8 వేలమంది రిక్షా కార్మికులు అన్ని పట్టణాలలోకన్నా అత్యధికంగావున్న రిక్షా అద్దె రేటును తగ్గించమని నోటీసు యిచ్చి శాంతియుతంగా నెలరోజులకుపైగా సమ్మె చేస్తున్నారు ప్రభుత్వం జోక్యం కల్గించుకొని కనీసం రిక్షా అద్దెను తగ్గించమని [illegible] ఆ విధంగా పరిష్కరించకుండా మొండిగా వున్న యజమానుల పక్షం వహించి నిర్బంధ విధానాన్ని అమలు జరపటం [illegible] 14-1-59 రాత్రి ఆకస్మికంగా యిండ్లపైదాడిచేసి విజయవాడపట్టణ కమ్యూనిస్టు ట్రేడ్ యూనియన్ రిక్షా కార్మికనాయకులను అరెస్టుచేసి జైళ్ళలో నిర్బంధించటం, 144 సెక్షన్ అమలు జరపటం శాంతియుతంగా పికెటింగు చేస్తున్న రిక్షా కార్మికులపైన, ప్రజలపైన, నాయకులపైన ప్రయోగించి [illegible] ద్వారా సమ్మెను నిర్బంధ విధానంతో అణచి వేయటానికి కాంగ్రెసు ప్రభుత్వం పూనుకొన్నదని స్పష్టమౌతోంది ఇట్టి కార్మిక వ్యతిరేక నిర్బంధ విధానాన్ని ఆంధ్రప్రదేశ్ లోని అన్ని కార్మిక సంఘాలు, యితర ప్రజాసంఘాలు ఖండించి, అరెస్టయిన వారిని విడుదల చేయాలనీ, 144 సెక్షన్ రద్దుచేయాలనీ, సమిష్టి చర్చల ద్వారా సమస్యలను పరిష్కరించాలనీ, ప్రభుత్వాన్ని కోరవలసిందిగా విజ్ఞప్తి చేస్తున్నాను

అల్యూమినం కార్మిక సంఘాధ్యక్షుని ప్రకటన

అల్యూమినం కార్మిక సంఘాధ్యక్షులు శ్రీ చేబ్రోలు అప్పలస్వామిగారొక ప్రకటనచేస్తూ రిక్షా కార్మికులపై ప్రభుత్వ దమననీతిని ఖండించారు సమ్మె పరిష్కారానికి ఇప్పటికైనా ప్రభుత్వం పూనుకోవాలని కోరారు

బందరు జైలులో విజయవాడ కార్మిక నాయకుల నిరాహారదీక్ష

రిక్షా కార్మికులపైన, పౌరులపైన ప్రభుత్వం ప్రయోగిస్తున్న దమననీతికి నిరసన

బందరు, జనవరి 16

ప్రభుత్వాధికారులు విజయవాడలో ప్రారంభించిన విచ్చలవిడి అరెస్టులకు, 144వ సెక్షన్ ప్రయోగానికి నిరసనగా స్థానిక సబ్ జైలులో ఉన్న విజయవాడ కార్మిక నాయకులు కమ్యూనిస్టు నాయకులు నేటినుండి నిరాహారదీక్ష ప్రారంభించారు

14 వ తేదీ అర్ధరాత్రి పోలీసులు వీరిని విజయవాడలో వారివారి గృహాలలో ఆకస్మికంగా అరెస్టుచేసిన విషయం పాఠకులకు విదితమే స్థానిక సబ్ జైలులో నేడు నిరాహారదీక్ష ప్రారంభించిన కార్మిక నాయకులలో విజయవాడ పట్టణ కమ్యూనిస్టు కమిటీ కార్యదర్శి శ్రీ తమ్మిన పోతరాజు, మున్సిపల్ వైస్ ఛైర్మన్ శ్రీ టి వెంకటేశ్వరరావు, మున్సిపల్ కౌన్సిలర్లు శ్రీ వెల్లంకి సుబ్బారావు, శ్రీ ఉప్పలపాటి రామచంద్రరాజు, రిక్షా కార్మిక నాయకులు శ్రీ వెల్లర్తి శ్రీరాములు, శ్రీ చలసాని వెంకటరత్నం, శ్రీ గొట్టేటి కొండలరావు గార్లున్నారు

సబ్ జైలు సూపరింటెండెంట్ ద్వారా జిల్లా మేజిస్ట్రేట్ కు తమ నిరాహారదీక్ష గురించిన నోటీసు పంపారని తెలుస్తున్నది

14 వ తేదీ అర్ధరాత్రివేళ తమ యిండ్లపైబడి అకారణంగా తమ్ము అరెస్టుచేసి, ఎక్కడికో చెప్పకుండా కట్టుకొన్న బట్టలతో నిర్బంధించి తీసుకొనిపోయారనీ, మేజిస్ట్రేట్ ఎదుట హాజరుపరచకుండా బందరు సబ్ జైలులో పెట్టారనీ, ఇది పూర్తిగా అక్రమమనీ వీరు ఇందులో పేర్కొన్నట్టు తెలుస్తోంది

జామీనుపై విడుదల కోరడానికి తమకు అవకాశం నిరాకరించారనీ, ఈ నిర్బంధానికిగల కారణాలుకూడా తమకు తెలియజేయలేదనీ, అధికారులు అవలంబించిన ఈ వైఖరి ప్రాథమిక స్వత్వాలకు పూర్తిగా విరుద్ధమని కూడా వీరు స్పష్టంచేసినట్లు తెలుస్తోంది.

గతనెలరోజులుగా శాంతియుతంగా జరుగుతున్న 8 వేల రిక్షా కార్మికుల సమ్మెను న్యాయంగా పరిష్కరించడంలో అధికారులు విఫలులయ్యారనీ, స్థానిక కాంగ్రెస్ శాసనసభ్యుడు శ్రీ చిట్టి మద్దతుతో రిక్షా యజమానులు అవలంబించిన మొండివైఖరియే ఈ ప్రతిష్టంభనకు ముఖ్యకారణమనీ, అటువంటి యజమానులపైన, శ్రీ చిట్టిపైన తగుచర్య తీసుకోవడానికి బదులు తమ్ము అరెస్టుచేసి పట్టణంలో 144వ సెక్షన్ ప్రయోగించడం పూర్తిగా అన్యాయమనీ వీరు స్పష్టంచేసినట్లు తెలుస్తోంది

మధ్యవర్తిత్వానికి కార్మికులు అనేకసార్లు సంసిద్ధత తెల్పినప్పటికీ, యజమానులు అందుకు తిరస్కరించినప్పుడు వారిపై వత్తిడి తేవటానికి బదులు, సమ్మెను భగ్నం చేయడమే ప్రధానంగా పెట్టుకొన్న యజమానుల పక్షం వహించడం, వారికి మద్దతు యిస్తున్న కాంగ్రెస్ శాసనసభ్యుని మాటలను వేదవాక్యంగా తీసుకోవడం అన్యాయమని వీరు పేర్కొనినట్లు తెలుస్తోంది

ప్రజాస్వామిక పద్ధతులకు, కనీస ప్రాథమిక స్వత్వాలకు విరుద్ధంగా ప్రభుత్వాధికారులు, పోలీసు అధికారులు అవలంబించిన ఈ విధానాలకు నిరసనగా తాము నిరాహారదీక్ష ప్రారంభిస్తున్నామని వీరు తెలియపర్చారు

151 వ సెక్షన్ క్రిందచేసిన ఈ డిటెన్షను వెంటనే రద్దుపరచుకోవాలనీ విజయవాడలో 144 వ సెక్షన్ ఉపసంహరించాలనీ, [illegible] అరెస్టుచేసినవారినందరినీ విడుదలచేయాలనీ ఈ కార్మిక నాయకులు కోరినట్లు తెలుస్తోంది

జైలులో [illegible] తమ్ము లాకప్ లో ఉంచరాదనీ, వార్తాపత్రికలు, పుస్తకాలు, బెడ్డింగులు, బట్టలు మొదలైన సౌకర్యాలను అనుమతించాలనీ, తమ్ము విజయవాడకే తీసుకొని వెళ్ళాలనీ, నిరాహారదీక్ష సాగించుచున్న తమకు ఒక్కొక్కరికి రోజుకు నాల్గు నిమ్మకాయలు, ఉప్పు సప్లయి చేయాలనీ కోరినట్లు తెలుస్తోంది

రిక్షా కార్మికుల న్యాయమైన కోర్కెలను అంగీకరించి సమ్మె వివాద పరిష్కారానికి సరియైన పద్ధతులు అవలంబించాలని వీరు అధికారులకు ఇందులో తెలియపరిచారు

బాలల ఫిల్ములను ముందు హిందీలో తయారుచేసి ఆ తర్వాత ప్రాంతీయ భాషల్లో డబ్ చేయాలని కేంద్ర విద్యామంత్రి అంటున్నారు

నెల్లూరులో అరెస్టులు

నెల్లూరు, జనవరి 16

నెల్లూరు టవునులో నిన్నరాత్రి పోలీసులు స్టేషన్ హౌస్ పేటలో దాడులు జరిపి (1) ఎర్రమాటల సుబ్బారెడ్డి, (2) మునగల కొండయ్య, (3) మాకిల వెంకయ్య (4) ఎక్కలూరి యూసఫ్ [illegible] రమణయ్య, (5) రావూరపు చినకోటయ్య, (6) [illegible] వెంకట్రామయ్య, (7) [illegible] ముస్తాన్ అనువారలను అరెస్టు చేశారు

ప్రస్తుతం కాన్పు తీసికొనుబడి, గాయాలు తగిలి హాస్పిటలులో చికిత్స పొందుతున్న 6 గురు, లోగడ అరెస్టు చెయ్యబడిన 29 మంది, నిన్నరాత్రి అరెస్టు చేయబడిన పై 7 గురు, యింకా అరెస్టు చేయవలసి వున్న 12 గురు మొత్తం 54 మందిపై ఇండియన్ పీనల్ కోడ్ 147, 426, 307 — 149 — 399, 395 - 114, 382 సెక్షన్ల క్రింద యీ దినం పోలీసులు నెల్లూరు అడిషనల్ సబ్ మేజిస్ట్రేటు కోర్టులో ఛార్జిషీటు దాఖలుచేశారు

ఇంతేగాక డా॥ పి వి రామచంద్రారెడ్డి యింకొక 38 మందిపైన ఒక కేసు, మహమ్మద్ ఇస్మాయిల్ యింకొక 6 గురుపైన వేరొక కేసు పెట్టుతున్నారు

శాంతి సేనలో చేరవలసిందని రాజస్థాని ప్రజలకు ఆచార్య భావే విజ్ఞప్తి చేశారు

ఆంధ్రశాసనసభ

హైద్రాబాద్, జనవరి 17

ఆంధ్ర శాసనసభ తిరిగి ఫిబ్రవరి 16 వ తేదీ సోమవారం మధ్యాహ్నం నాలుగు గంటలకు సమావేశమవుతుంది

ఆంధ్రప్రదేశ్ శాసన మండలి సమావేశం ఫిబ్రవరి 20 వ తేదీ సాయంత్రం 5-30 గంటలకు ప్రారంభం కాగలదని అధికారరీత్యా ప్రకటించబడింది (ప ప)

సూర్యునికి సమీప స్థానంలో రాకెట్

మాస్కో, జనవరి 16

సోవియట్ రాకెట్ (కృత్రిమ సౌరగ్రహం) సూర్యునిచుట్టూ తన పరిభ్రమణంలో ఇప్పుడు సూర్యునికి అతి సమీప స్థానానికి చేరుకుందని 'టాస్' నేడు ప్రకటించింది ఈ స్థానం సూర్యునికి కోటి మైళ్ళ దూరాన వుంది అంటే, భూమికన్నా సుమారు 8,72,000 మైళ్ళు ఈ రాకెట్ సూర్యునికి దగ్గరగా ఉందన్నమాట సూర్యునిచుట్టూ తన పరిభ్రమణంలో ఈ స్థానంలో వున్నప్పుడే రాకెట్ కి గ్రీష్మఋతువు.

ఢిల్లీలో గ్రొట్వాల్ కు సన్మానం

న్యూఢిల్లీ, జనవరి 16

తూర్పు జర్మనీ ప్రధాని గ్రొట్వాల్ కు ఢిల్లీ పౌరులు నేడు సన్మానం జరిపారు ఈ సన్మాన సభకు మేయరు శ్రీమతి అరుణా అసఫ్ అలీ, విదేశ రాయబారులు, వాణిజ్య వేత్తలు, కమ్యూనిస్టుపార్టీ అగ్రనాయకులు శ్రీ అజయకుమార్ ఘోష్, శ్రీ పి సి జోషీ మున్నగు ప్రముఖులు హాజరయ్యారు

మద్రాసు రెవెన్యూ సవరణ చట్టం

హైద్రాబాదు, జనవరి 17

మద్రాసు రెవెన్యూ [illegible] చట్టం జనవరి 16 వ తేదీ నుంచీ అమలులోకి వచ్చిందని ఆంధ్ర ప్రభుత్వం ప్రకటించింది (ప.ప)

భారతీయగ్రామాలపై పాక్ సైనికుల కాల్పులు

పంటలకు నిప్పంటించినట్లు వార్త

షిల్లాంగ్, జనవరి 16

అస్సాంలోని ఖాసీ, జైంతియా జిల్లా కారొయ్ గోరా గ్రామంపైన, కాచార్ జిల్లా పాత్రకండిలా గ్రామంపైన పాకిస్తాన్ సైనికులు కాల్పులు నిన్నటినుంచి సాగిస్తున్నారు

పాకిస్తాన్ సైనికులు ఎలాంటి హేతువు లేకుండానే యీ కాల్పులు ప్రారంభించారని వార్తలు తెలుపుతున్నాయి

భారతదేశానికి చెందిన యీ గ్రామాలలో పంటలను కూడా పాకిస్తానీయులు తగలబెట్టారు ఇంకా పాకిస్తాన్ సైనికులు తుపాకి కాల్పులు సాగిస్తూనే వున్నారు

అదనపు కరువుభత్యం

హైద్రాబాద్, జనవరి 17

హైద్రాబాద్ సికింద్రాబాదు నగరాల్లోవుండే ప్రభుత్వోద్యోగులకు ఇస్తున్న ఆరురూపాయల అదనపు కరువుభత్యాన్ని ఈ జనవరి నెలనుంచి హైద్రాబాదు జిల్లాలోని ఉద్యోగులకుకూడా ఇవ్వడానికి ప్రభుత్వం నిర్ణయించింది (ప ప)



పెళ్లంటే మీ అభిప్రాయం " పెళ్లంటే వట్టి తాళికట్టడంకాదు మనస్సులు కలవాలంటాను " మనస్సులు కలవకపోతే తాళి తీసి అవతల పారవేయమంటారా ?"

"నీకు ఏడో ఏటనే పెళ్లయింది ఆనాడు కోపంకొద్దీ అక్క బలవంతాన లాగి వేసినదీ మాంగల్యం ఇది నీకు అగ్నిపరీక్ష

ఒకరికి అంకితమైన దానిని ఇంకొకరికి మనస్సు ఎలా యిస్తాను ? ఈ పాప కూపంలో పడకుండా విలబడగలనా నాయనమ్మా "

తాను ప్రేమిస్తున్నది తన భర్తనని తెలియక ప్రియుడు పరాయివాడనే భ్రమతో
మనస్సు ఒకవైపూ మాంగల్యం మరొకవైపూ లాగుతూ ఉంటే మధ్య నలిగిపోయిన

శీలవతి విచిత్ర గాథ
చూడాలంటే

అన్నపూర్ణా
మాంగల్యబలం

మహిళలకు మహోజ్వల
సందేశమిచ్చే మహత్తరచిత్రం

తీరు - తెన్నులు

ప్రజాస్వామిక సోషలిజం తీరు

గ్రామీణ వికేంద్రీకరణ సిద్ధాంతాన్ని ప్రబోధించేవారు తద్వారా ప్రజాస్వామిక [illegible] అధికార వికేంద్రీకరణ [illegible] ఆంధ్ర ప్రాంతంలో [illegible] తెలంగాణా ప్రాంతంలో [illegible] అధికారంలో [illegible] దండ [illegible]

ఇప్పుడు [illegible] కాంగ్రెసు [illegible] 'ప్రజాస్వామిక [illegible]' [illegible] ఈ పాలకులు [illegible] మంత్రులకు [illegible]

ప్రజలలో [illegible] హైదరాబాదు [illegible] అధికార వికేంద్రీకరణ [illegible] అన్ని జిల్లాల్లోనూ [illegible] జరుగుతోంది

మొన్నటి "24, 25 తేదీలలో [illegible] 'ప్రజాస్వామిక' [illegible] మంత్రి [illegible]

[illegible] 31వ తేదీ [illegible] శ్రీ [illegible] కాంగ్రెసు [illegible] 144 సెక్షను [illegible] 50 మంది [illegible]

[illegible] 15మంది [illegible] రిక్షా కార్మికుల [illegible] కాంగ్రెస్ పాలకులు [illegible] ప్రశాంతంగా [illegible] రిక్షా కార్మికుల శాంతి [illegible] "ప్రజాస్వామిక సోషలిజం" [illegible] 144వ సెక్షను [illegible]

కాంగ్రెసు ప్రభుత్వ విధానం "ప్రజాస్వామిక సోషలిజం" ఆంధ్ర ప్రదేశ్‌లో కాంగ్రెసు పాలకుల [illegible] ప్రకారం [illegible] సోషలిజం, [illegible] ప్రజాస్వామ్యం గాబోలు!

—రవి

పాల్ రాబ్సన్ ఆరోగ్య స్థితి

క్రెమ్లిన్ ఆసుపత్రిలో చికిత్స

మాస్కో, జనవరి 14

మాస్కోలో అస్వస్థుగా జబ్బుపడిన ప్రఖ్యాత అమెరికా నీగ్రో గాయకుడు శ్రీ పాల్ రాబ్సన్ ఆరోగ్య పరిస్థితి [illegible] కొంత మెరుగైంది

గత వారాంతంలో భారతదేశానికి ప్రయాణం కాబోతుండగా ఆయన [illegible]

పాల్ రాబ్సన్ క్రెమ్లిన్ ఆసుపత్రిలో [illegible] "సన్స్ ఆఫ్ ఇండియా" పత్రిక మాస్కో విలేకరి రాల్ఫ్ పార్కర్ తెలుపుతున్నాడు

తూర్పు జర్మనీ ప్రధాని పర్యటన సమాప్తి

న్యూఢిల్లీ, జనవరి 16

జర్మనీ శాంతిసంధి ఒడంబడికలో [illegible] ప్రయత్నాలన్నింటినీ [illegible] పంచశీలా ప్రాతిపదికపై జర్మన్ సమస్యను శాంతియుతంగా పరిష్కరించాలని ప్రధాని నెహ్రూ, తాను ఒకే విధంగా అభిప్రాయ పడుతున్నట్లు [illegible] తూర్పు జర్మనీ ప్రధాని గ్రోటెవోల్ [illegible]

"భారతదేశ ప్రజలు, ప్రభుత్వము [illegible]" అని ఆయన తన ప్రకటనలో [illegible]

[illegible] మధ్య స్నేహం, [illegible] అభివృద్ధి [illegible] ఆయన [illegible]

తూర్పు జర్మనీ ప్రధాని గ్రోటెవోల్ తన భారతదేశ పర్యటనను ముగించుకొని, కలకత్తా మీదుగా ఉత్తర వియత్నామ్ రాజధాని హనోయ్‌కి ప్రయాణమై వెళ్ళారు

డల్లెస్‌తో మరొకసారి మికోయాన్ సంభాషణలు

వాషింగ్టన్, జనవరి 16

సోవియట్ ఉపప్రధాని అనస్తాస్ మికోయాన్ [illegible] అమెరికా విదేశాంగ మంత్రి డల్లెస్‌ని మరొకసారి [illegible] కలుసుకొని [illegible] నిమిషాలసేపు మాట్లాడుకున్నారు

న్యూయార్క్‌లో తన కార్యక్రమం పూర్తి చేసుకొని మికోయాన్ [illegible] వాషింగ్టన్ తిరిగి వచ్చారు

ఈ సాయంత్రం [illegible]

మికోయాన్, డల్లెస్‌ల [illegible] సంభాషణలను [illegible] ఏర్పాట్లు జరిగింది

సాయంత్రం సంభాషణల [illegible] అమెరికా [illegible] మికోయాన్ గౌరవార్థం [illegible] విందు [illegible]

[illegible] రాత్రి ఒక ప్రైవేటు [illegible] మికోయాన్ గౌరవార్థం [illegible] డల్లెస్, మికోయాన్ [illegible]

న్యూయార్క్‌కు ది ప్రయాణం

న్యూయార్క్‌నుండి వాషింగ్టన్‌కి మికోయాన్ [illegible] ప్రయాణం చేశారు [illegible] న్యూయార్క్‌లో [illegible] స్టేషనులో, [illegible]

స్టేషన్‌లోని [illegible] ప్రతి [illegible]

మికోయాన్ [illegible] మికోయాన్ [illegible]

అయితే మికోయాన్ [illegible] 39 [illegible] మికోయాన్ [illegible]

[illegible] మికోయాన్ [illegible]

అమెరికా వర్తక ప్రముఖులకు వాగ్దానం

న్యూయార్క్, జనవరి 16

వాషింగ్టన్‌కు [illegible] న్యూయార్క్‌లోని ప్రముఖ [illegible] "అర్థికాభివృద్ధి సంఘం"లో మికోయాన్ గౌరవార్థం విందు చేశారు. అమెరికాలోని ప్రధానమైన వర్తక, [illegible]

విందులో ప్రసంగిస్తూ అమెరికా సోవియట్‌ల [illegible] మికోయాన్ వాగ్దానం [illegible]

హామర్షెల్డు వ్యాఖ్య

[illegible], జనవరి 16

"అనస్తాస్ మికోయాన్ [illegible] ప్రధాన కార్యాలయా[illegible] హామర్షెల్డు [illegible]

అయితే [illegible] సోవియట్ [illegible] హామర్షెల్డ్ అన్నారు

మికోయాన్‌కీ, తనకూ జరిగిన సంభాషణలు [illegible] హామర్షెల్డ్ అన్నారు

అల్జీరియా సమస్యపై మికోయాన్

[illegible], జనవరి 16

[illegible] ప్రధాన కార్యాలయంలో [illegible] మికోయాన్ని అల్జీరియా సమస్య గురించి [illegible] అల్జీరియాలో శాంతిని స్థాపించేందుకు [illegible] అడిగారు

"అల్జీరియా సమస్యను గురించి సోవియట్ వైఖరి ప్రపంచంలో అందరికీ తెలిసినదే" అని మికోయాన్ జవాబు చెప్పారు

"వలస పాలితత్వం నుండి విముక్తి [illegible] స్వాతంత్ర్యాన్ని సాధించేందుకు అల్జీరియా ప్రజలు ఒక ధర్మ యుద్ధాన్ని సాగిస్తున్నారు [illegible] సోవియట్ ప్రజలు [illegible]

"ఈ సమస్యను ఫ్రాన్స్ శాంతియుతంగా పరిష్కరించు [illegible] అల్జీరియా సమస్య న్యాయసమ్మతంగా పరిష్కారం [illegible]" అని ఆయన తెలిపారు

అరబ్బు జాతీయత

"అరబ్బు జాతీయతను గురించి ప్రస్తావిస్తూ, [illegible] అరబ్బు [illegible] అని మికోయాన్ అన్నారు [illegible] సోవియట్ ప్రజల [illegible] మికోయాన్ తెలిపారు

విశ్వాంతరాళ సమస్య

విశ్వాంతరాళ శాంతియుత వినియోగం విషయమై [illegible] (ఈ ప్రతిపాదన [illegible])

[illegible] 18 మంది [illegible] 12 మంది అట్లాంటిక్, బాగ్దాద్, [illegible] సోషలిస్టు [illegible] మికోయాన్ [illegible]

అణ్వస్త్ర పరీక్షల నిలుపుదల [illegible] అమెరికా [illegible] అని ఆయన తెలిపారు

మత్తయ్ కుంభకోణం

నెహ్రూ అంతరంగిక కార్యదర్శి రాజీనామా

బహిరంగ విచారణ జరపాలని శ్రీ భూపేష్‌గుప్త సూచన

న్యూఢిల్లీ, జనవరి 16

ప్రధాన మంత్రి నెహ్రూ అంతరంగిక కార్యదర్శి శ్రీ ఎమ్. ఓ. మత్తయ్ తన పదవికి రాజీనామా నిస్తూ ప్రధానికి లేఖ వ్రాశారు. శ్రీ మత్తయ్ రాజీనామా లేఖలో పేర్కొనబడిన విషయాలన్నీ దురుద్దేశ పూరితాలని విమర్శిస్తూ ఐ. పి. ఏ. వార్తాసంస్థ సంపాదకులు ఒక ప్రకటన చేశారు. ఈ కుంభకోణంపై బహిరంగ విచారణ జరపాలని సూచిస్తూ రాజ్యసభలో కమ్యూనిస్టు పక్ష నాయకులు శ్రీ భూపేష్‌గుప్తాగారు మరొక ప్రకటన చేశారు

ప్రధానమంత్రి అంతరంగిక కార్యదర్శి పదవికి రాజీనామా నిస్తూ శ్రీ మత్తయ్ ప్రధానికి ఈ నెల 12వ తేదీన లేఖ వ్రాశారు [illegible] అమెరికన్ వర్గాలతోను శ్రీ మత్తయ్‌కి సన్నిహిత సంబంధాలు గల వని నిరూపిస్తూ ఐ. పి. ఏ. వార్తాసంస్థ [illegible] 'విశాలాంధ్ర' [illegible] ప్రకటించాము

శ్రీ ఎమ్. ఓ. మత్తయ్ తన రాజీనామా లేఖలో పేర్కొన్న ప్రధానాంశాలు ఇవి

కమ్యూనిస్టు పత్రికలు, [illegible] ప్రకటించిన [illegible] ఆరోపణల [illegible]

[illegible] ట్రస్టు గురించి శ్రీ రాజకుమారి [illegible] లేఖ వ్రాశారు [illegible] శ్రీమతి రాజకుమారి అమృతకౌర్, [illegible] ధర్మ సంస్థను స్థాపించాలని [illegible]

[illegible]" అని, మికోయాన్ అన్నారు

నేను మిమ్మల్ని 1946 జనవరిలో మొదటిసారిగా [illegible] అప్పట్లో మీతో [illegible] నేను [illegible]

ఆ తర్వాత [illegible] 1946 సెప్టెంబరులో, మీరు తాత్కాలిక ప్రభుత్వంలో [illegible] ప్రభుత్వోద్యోగిగా పనిచేయటానికి నేను [illegible]

1947 ఆగస్టు 15వ తేదీన స్వాతంత్ర్యం రావటం, ప్రభుత్వోద్యోగిగా [illegible]

[illegible] మీ [illegible] ప్రభుత్వ తాత్కాలికోద్యోగిగా నేను అప్పటినుంచీ పనిచేస్తున్నాను [illegible]

నా సొంత డబ్బును [illegible] 1952లో [illegible] రు. 1,20,000 [illegible]

తర్వాత [illegible]

[illegible] ఇన్సూరెన్సు పాలసీ [illegible] 18,290.63 [illegible] 31,500 [illegible]

అమెరికన్ వర్గాలతో మిత్రత్వం

అమెరికన్ వర్గాలతో సన్నిహిత [illegible] కమ్యూనిస్టులు నాపై ఆరోపిస్తున్నారు [illegible]

[illegible] నేను అందరితోను స్నేహం [illegible] భారత ప్రభుత్వంపైన [illegible] కమ్యూనిస్టుపార్టీ [illegible]

నేను [illegible] ఆరోపణలను ఖండించి, [illegible] శ్రీమతి అమృతకౌర్ [illegible]

[illegible] 18 సంవత్సరాలను [illegible] శ్రీ మత్తయ్ [illegible] పేర్కొన్నారు

శ్రీమతి రాజకుమారి అమృతకౌర్ లేఖ

ప్రధాని నెహ్రూకు [illegible] ఆరోగ్యమంత్రి శ్రీమతి రాజకుమారి అమృతకౌర్ వ్రాసిన లేఖలోని ముఖ్యాంశాలు ఇవి

[illegible] సంవత్సరాల క్రితం [illegible] 6 లక్షల [illegible] శ్రీ మత్తయ్ తల్లి [illegible] ధర్మ సంస్థను స్థాపించడానికి [illegible] శ్రీ మత్తయ్ తల్లి [illegible]

[illegible] రు. 1,18,683-31 [illegible] శ్రీ శాంతిప్రసాద్ జైన్ [illegible] శ్రీ హరిదాస్ ముంద్రా [illegible] 25 వేల [illegible]

[illegible] 75 వేల [illegible] రు. 189-06 [illegible]

[illegible] శ్రీమతి అమృతకౌర్ తెలిపారు

ఐ. పి. ఏ. వార్తాసంస్థ సంపాదకుని ప్రకటన

ఈ రెండు లేఖలపైన ఐ. పి. ఏ. వార్తాసంస్థ సంపాదకుడు ఈ క్రింది ప్రకటన చేశారు.

ప్రధాని నెహ్రూ అంతరంగిక కార్యదర్శి శ్రీ మత్తయ్‌కి అమెరికన్ [illegible] సన్నిహిత సంబంధం [illegible] ఐ. పి. ఏ. వార్తాసంస్థ [illegible]

శ్రీ మత్తయ్ [illegible] శ్రీ మత్తయ్ [illegible] శ్రీమతి అమృతకౌర్ [illegible] శ్రీ మత్తయ్ శ్రీ హరిదాస్ ముంద్రాతో [illegible]

ఢిల్లీలోని [illegible] ధర్మసంస్థ [illegible] 75 వేలు [illegible]

[illegible] ఈ ధనం [illegible] 10 లక్షలు [illegible] ఈ విషయాన్ని శ్రీమతి అమృతకౌర్ తన లేఖలో [illegible] ఈ ధర్మ సంస్థ నిధులు [illegible] 20 లక్షలు [illegible]

[illegible] ఈ ధర్మసంస్థ [illegible] శ్రీమతి అమృతకౌర్ [illegible]

[illegible] ఐ. పి. ఏ. వార్తాసంస్థ [illegible] శ్రీ మత్తయ్ [illegible]

"[illegible], శ్రీ మత్తయ్ ప్రధాని నెహ్రూకి [illegible]

[illegible] శ్రీ [illegible] ఐ. పి. ఏ. వార్తాసంస్థ [illegible]

శ్రీ భూపేశ్‌గుప్తా ప్రకటన

[illegible] శ్రీ భూపేశ్‌గుప్త ఈ క్రింది ప్రకటన చేశారు

ప్రభుత్వోద్యోగియైన శ్రీ మత్తయ్ [illegible] ప్రకటించిన [illegible]

[illegible] శ్రీ మత్తయ్ [illegible] శ్రీ మత్తయ్ [illegible] కమ్యూనిస్టుపార్టీ [illegible]

[illegible] ప్రధాని [illegible] ప్రభుత్వం [illegible] శ్రీ మత్తయ్ [illegible]

[illegible] శ్రీ మత్తయ్ [illegible] శ్రీ మత్తయ్‌పై [illegible] ఆరోపణలపై [illegible] బహిరంగ [illegible] శ్రీ భూపేశ్‌గుప్తా [illegible]

నెల్లూరు కొల్వులకు నిరసన

[illegible], జనవరి 16

[illegible] ప్రజలపై [illegible] బహిరంగ సభలో [illegible]

[illegible] శ్రీ [illegible] కమ్యూనిస్టు [illegible] శ్రీ [illegible] ప్రసంగించారు.

[illegible]

[illegible] శ్రీ [illegible]

[illegible] 700 రూ [illegible] 15 [illegible]

[illegible] ప్రభుత్వ [illegible] బహిరంగ [illegible] ప్రభుత్వాన్ని కోరుతూ [illegible]

సైనిక నివాసాల నిర్మాణం

అంబాలా, జనవరి 16

భారత సైనికులు [illegible] ప్రధాని నెహ్రూ [illegible] భారత సైనికుల దీక్షను, సైన్యాన్ని ప్రశంసించారు

ఆంధ్ర ప్రదేశ్ కాంగ్రెసుపార్టీలో నానాట పెరుగుతున్న స్పర్ధలు

అధికార ముఠాతో విభేదిస్తున్నవారు ప్రజాతంత్ర ప్రతిపక్ష నిర్మాణానికి తోడ్పడాలని విజ్ఞప్తి

ఆంధ్ర కాంగ్రెసు పార్టీలోని అధికార ముఠాను, మాజీ కె. యల్ పి. వర్గాలను మధ్య రోజు రోజుకు పెరుగుతున్న చీలికలు, రాష్ట్రంలోని ప్రజాతంత్ర ఉద్యమంపై వాటికిగల ప్రభావాలను భారత కమ్యూనిస్టుపార్టీ కార్యదర్శులలో ఒకరైన శ్రీ బసవపున్నయ్యగారు ఈ వ్యాసంలో చర్చించారు మాజీ కె. యల్ పి ముఠావారు, ప్రజా సమస్యలపై తమ ప్రస్తుత దృక్పథాన్ని మార్చుకొని, ప్రజాతంత్ర ప్రతిపక్ష నిర్మాణానికి తోడ్పడవలసిందిగా రచయిత విజ్ఞప్తి చేశారు

శ్రీ మాకినేని బసవపున్నయ్య

ఇటీవల కేరళంలో ఏదో ఒక రాష్ట్ర కాంగ్రెసు పార్టీలో ముఠా తగవులనో, లేదా చీలికలనో వార్తలు వదని రోజంటూలేదు ఈ విషయం పత్రికలు చదివే వారందరికీ బాగా తెలుసు ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీలో శ్రీ చెన్నారెడ్డి గారి వర్గానికి చెందిన ఎం ఎల్ ఏలు, పార్లమెంటు సభ్యులు, మరి కొంతమంది కాంగ్రెసు వాదులు 1958 డిసెంబరు 1న హైదరాబాద్‌లో సమావేశమై ఒక తీర్మానాన్ని చేసి దాన్ని పత్రికా ముఖాన ప్రకటించారు దానితో ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్‌పార్టీలో నానాటికీ పెరిగిపోతున్న స్పర్ధలు, చీలికల్ని గూర్చి కేరళంలోని పత్రికల్లో పెద్దగా ప్రకటించిన విషయమూ అందరికీ తెలిసినదే అధికార కాంగ్రెసు వర్గంలో (శ్రీ సంజీవరెడ్డి వర్గానికి) ముఠాతత్వం, ఆశ్రిత పక్షపాతం, బంధుప్రీతి, తప్పుడు పరిపాలన పెరిగి పోయాయని, శ్రీ చెన్నారెడ్డి వర్గం పై తీర్మానంలో విమర్శించింది ఇదేగాక అధికారవర్గంవారి ఇంకా అనేక లోపాల్ని కూడా బయటపెట్టింది జిల్లా, తాలూకా స్థాయిలలో కాంగ్రెస్ కార్యకర్తల సమావేశాల్ని జరిపి తీర్మాన పాఠం ప్రకారం వాన్ని బోధించవలసిందిగా శ్రీ చెన్నారెడ్డి వర్గం తన అనుయాయులకు విజ్ఞప్తి చేసింది అంతేగాక బహుశా కాంగ్రెసునుండి విడిపోయే అవకాశం కూడా వున్నట్లు కాంగ్రెస్ అధిష్టానవర్గాన్ని హెచ్చరించింది కూడా

ఈ పరిణామాలన్నీ కేరళ శాస్త్రో, కూస్తో రాజకీయాలు తెలిసిన వారందరి లోనూ ఆసక్తిని రేకెత్తించాయి ఆంధ్రప్రదేశ్ రాజకీయ జీవితంలో ఈ పరిణామాల యొక్క వాస్తవిక స్వభావం, వాటి అర్థం, ప్రాముఖ్యత ఏమిటన్న ప్రశ్నలు తలెత్తాయి ఈ పరిణామాల్ని గూర్చి సరైన అంచనా వేసుకోవాలంటే మనం వీటి సాంఘిక, ఆర్థిక, రాజకీయ పునాది ఏమిటి అన్న విషయం పై చర్చించుకోవాల్సి వుంటుంది

ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్‌లో "తిరుగుబాటుదార్లు"

ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసుపార్టీలో ప్రస్తుత 'తిరుగుబాటు'దార్ల వర్గం కూడా అంతాఒకేఒకవర్గంఅని అనుకో కూడదు ఎందుకంటే వారిలో కూడా అనేక చిన్న చిన్న ముఠాలుగా చీలి వున్నారు వారి నాయకులు మాజీమంత్రులైన గౌతు లచ్చన్న, శ్రీ చంద్రమౌళి, శ్రీ పిలులరెడ్డి, ఎగ్బోటే, డాక్టర్ చెన్నారెడ్డిగారలు. వీరిని స్థూలంగా మూడుగ్రూపులక్రింద విభజించవచ్చు ఒకటి, మాజీ కృషికార్ లోక్‌పార్టీ (కె ఎల్ పి), రెండు, డాక్టర్ చెన్నారెడ్డి గ్రూపు (ఇది 'తెలంగాణా ప్రాంతీయ ప్రయోజనాల్ని రక్షిస్తానని చెప్పుకుంటుంది), మూడవది, కరుడుగట్టిన పాత మితవాద కాంగ్రెసు నాయకుడు శ్రీ కె చంద్రమౌళి నాయకత్వాన వున్న గ్రూపు

తిరుగుబాటుదార్ల సమావేశంలో జరిగిన చర్చలు తిరిగి మూడురకాల విస్తృతమైన రాజకీయ ధోరణుల్ని ప్రతిబింబించాయని చెప్పాలి ఏమంటే, శ్రీ గౌతు లచ్చన్న నాయకత్వాన వున్న కృషికార్ లోక్ పార్టీ గ్రూపువారు కాంగ్రెసు నుండి పూర్తిగా విడిపోయి ఒక ప్రత్యేక పార్టీని నిర్మించాలని పట్టుపట్టారు ఇక చెన్నారెడ్డి వర్గంవారు, ఆయన అనుయాయులు తరుచుగాను కాంగ్రెసునుండి విడిపోవడం జరగదని, ఒకవేళ కాంగ్రెసునుండి తమను పైకిలిగిస్తే మాత్రం అందువల్ల ఉత్పన్నంకాగల ఫలితాల్ని ఎదుర్కోడానికి తాము సిద్ధంగా వుండమని వాదించారు పోతే ఇక మూడవ గ్రూపు నాయకుడు శ్రీ చంద్రమౌళిగారు ఈయన ఎట్టిపరిస్థితుల్లోనూ కాంగ్రెసును విడిచిపెట్టడానికి సుతరామూ ఒప్పుకోరు అంతగా అవసరమైతే రాజీయ సత్యాగ్రహం చేస్తారు గాని కాంగ్రెసుకు వ్యతిరేకంగా బయట గాని, లోపల వుండిగాని ఒక ముఠాని మాత్రం సృష్టించడానికి ఒప్పుకోరు

ఏమైనప్పటికీ పై గ్రూపులన్నింటికీ ఒకే ఒక లక్ష్యంవుంది అదే ప్రస్తుత శ్రీ సంజీవరెడ్డి మంత్రివర్గమూ దానికైన, దాని పాలన, నిర్మాణ విధానాల పట్ల వారంతటి వ్యతిరేకత ఆలాగే పై గ్రూపులన్నింటికీ ధనిక రైతులు, భూస్వామ్య వర్గాలతోను, ఏదో ఒక రూపంలో సంబంధాలున్నాయి.

కాంగ్రెసు పార్టీలో వస్తున్న ఈ స్పర్థలు, చీలికలు, వైవిధ్యాలు సంజీవరెడ్డి మంత్రివర్గంపై ప్రజల్లో నానాటికీ పెరిగిపోతున్న అశాంతి, అసంతృప్తి రూపంలో వెల్లడవుతున్నా, కాంగ్రెసులోని ఈ తిరుగుబాటు గ్రూపు నాయకులు మాత్రం ప్రజల బాగోగుల్నిగూర్చి గాని, వారి బాధల్నిగాని హృదయపూర్వకంగా ప్రతిబింబించే ధోరణులకు కులతత్వాన్ని ఒక సాధనంగా వినియోగించుకుంటున్నారనేది కూడా వాస్తవం బ్రిటిష్ సామ్రాజ్యవాద వ్యతిరేక పోరాటకాలంలో సహిచిత స్వభావంగల, అభివృద్ధి నిరోధకమైన కులతత్వ భావాలు కొంతవరకు కనుమరుగైన సంగతి నిజమే అయితే స్వాతంత్ర్య సముపార్జనానంతరం సార్వజనీన ఓటింగ్ పద్ధతి, పార్లమెంటరీ ప్రభుత్వవ్యవస్థ కేరళంలో వెలిసిన్న తర్వాత ఈ కులతత్వ భావాలు తిరిగి పెద్దగా తలెత్తడం నిజంగా విచారించ తగ్గ విషయం ఎన్నికల సమయంలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు కులతత్వ భావాలతో ఓటర్లను ఓట్లు అభ్యర్థించే స్థితికి కూడ అనేక పాల్గ దిగజారారు ప్రజల సాంఘిక, ఆర్థిక, రాజకీయ చైతన్యాన్ని పెంపొందించలేక పోయి, కులం ప్రాతిపదికపై ఓట్ల వర్షమిస్తే తప్పక లాభం చేకూరుతుందని వారు భావించడమే ఇందుకు కారణం అన్న సంగతి వేరే చెప్పనక్కర్లేదు

కులతత్వం దాని ప్రచారం ఆంధ్ర ప్రదేశ్‌లో మరో చెడు పరిణామంగా వుంది పారిశ్రామిక, వర్తక, తదితర ఉపరంగాలలో మధ్య తరగతి విద్యావంతులకు ఉద్యోగావకాశాలు అత్యంత కొరవడటంతో అసలే కొద్దిపాటి అవకాశాలున్న ప్రభుత్వ ఉద్యోగాల్లో ఉద్యోగం సంపాదించడం కోసం నానాతంటాలు పడుతున్నారు ఇటువంటి పరిస్థితుల్లో గత్యంతరం లేక ఏక కుల ప్రాతిపదికపైన ఉద్యోగాలు రాబట్టుకోడానికి ప్రయత్నాలు చేస్తున్నారు ఉద్యోగాన్వేషణలో పడతారనే చెప్పాలి అయితే ప్రజల బాధలను గూర్చి తమ స్థానాన్ని బలపర్చుకోడానికి వినియోగించుకోటంలో మాత్రం తటపటాయించటంలేదు

ప్రాంతీయ తత్వం, కులతత్వాల ప్రాబల్యం

అయితే అధికారపార్టీలోని ఈ పరిణామాల్నిగాని, వివిధరవిభేదాల్ని, చీలికల్నిగూర్చి వివరించుతున్న సందర్భంలో ఇవి కేవలం పదవుల కోసం జరిగే ముఠా తగవులుగాని లేదా నానాటికీ పెంపొందుతున్న [illegible] ప్రభావం వల్లగాని వారిలో ఇటువంటి చీలికలు ఏర్పడుతున్నాయని మాత్రమే చెప్పి పూరుకుంటే చాలదు

అలాగే ప్రతి విభేదాన్ని, చీలికను వర్గ దృక్పథంతో వివరించ బూనుకోవడం కూడా అర్థంలేనిదనే అవుతుంది ఇటువంటి సిద్ధాంత దృక్పథాన్ని అవలంబించటంవల్ల ఎట్టి ప్రత్యేక పరిస్థితుల్లోనైనాసరే వారసిస్టే కొన్ని ఇతర అంశాల్నిసహితం బయటపెట్టడంసాధ్యంకాదు అలాగే సరైన నిర్ణయానికి రావడానికిగాని, గుణపాఠాలు నేర్చుకోడానికిగాని ఈ దృక్పథం అనుసరణీయంకాదు

ప్రస్తుత ఆంధ్రప్రదేశ్ జనాభా మూడుకోట్ల పదిలక్షలు జనాభా దృష్ట్యా చూసినా, వైశాల్యం దృష్ట్యా చూసినా ఆంధ్రప్రదేశ్ భారత దేశంలో మూడో పెద్దభాషారాష్ట్రం రాష్ట్రంలో 20 జిల్లాలున్నాయి ఇవి మూడు పెద్ద ప్రాంతాలుగా విభజించబడి వున్నాయి వీటినే సర్కార్, రాయలసీమ (దత్తమండలాలు), తెలంగాణా ప్రాంతా అంటారు. ప్రాంతీయంగా ఇటువంటి విభజనజరగడంతో కొన్ని సాంఘికార్థిక, చారిత్రక అనుభవాలు ఈ ప్రాంతాల్లో ఏర్పడ్డాయి సహజాతిశేషంగా వున్న ఈ విభజనవల్ల కొంతవరకు ఈప్రాంతాల ప్రజల సాంస్కృతిక, రాజకీయ దృక్పథాలుకూడా పరిమితం చేయబడ్డాయి ప్రదేశ్ కాంగ్రెస్ పార్టీలో రాజకీయ ముఠాలు తలెత్తడానికి ఈ ప్రాంతాల ఆర్థిక ప్రాతినిధ్యం వహించేవారు కనబరుస్తున్న "ప్రాంతీయ తత్వం" కూడా ఒక కారణమని చెప్పాలి

అలాగే వివిధ కులాలనుండి (ఉదాహరణకు కమ్మ, రెడ్డి, కాపు, రాజు, వెలమ వగైరాలు) వచ్చిన నాయకులు తమతమ స్థానాల్ని పదిలపర్చు[illegible] జరుగుతున్న ఇటువంటి దుర్దృష్టకర పోటీలో లేదా దాక్షిణ్యంగా గాని, లాయల్టీగాగాని వృత్తి చేర్పరచుకుంటామని ప్రయత్నిస్తున్న సమయంలోగాని, వారిని అవకాశంగా తీసుకొని తమ తమ స్థానాల్ని బలపర్చుకొందుకు కొందరు 'కులాన్ని' ఒకసాధనంగావినియోగించుకుంటున్నారు అవిధంగా కొనసాగుతున్న అభివృద్ధి నిరోధకమైన కులతత్వం ఒక ప్రబల శక్తిగా తల ఎత్తి కూర్చుంది. ప్రస్తుత హిందూ సమాజంలో ఇదో తరహా మాటుతరహా క్రైస్తవ మతరూపం ధరించింది

ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ లో అంతర్గత పార్టీ వైరుధ్యాలు, చీలికలు, ముఠా తగవులు నిర్దిష్టమైన ప్రజా రాజకీయ కార్యాచరణ విధానంపైగాని, సరైన ప్రభుత్వ విధానాన్ని రూపొందించడంమీదగాని కేంద్రీకరించడం కన్నా పైన వివరించిన ప్రాంతీయ, కులతత్వ సమస్యల మీదనే చాలా ఎక్కువగా కేంద్రీకృతమై యున్నాయి ఫలితంగా రాయలసీమ - సర్కార్ల మధ్య, లేదా ఆంధ్ర - తెలంగాణాలమధ్య, లేదా ఒక కులానికిచెందిన నాయకత్వానికి-మరో కులానికిచెందిన నాయకత్వానికి మధ్య ప్రాంతీయ విభేదాలు, అందోళనలు పేరు ప్రధానంగా ముందుకొచ్చాయి సంకుచితమైన కులతత్వం, ప్రాంతీయ విభేదాలు ప్రాతిపదికగా ప్రజలమధ్య చీలికలు తేవడానికి చేసే కపట నాటకాలు, ప్రజాతంత్ర, ఐక్య ప్రజా ఉద్యమాలపైనా వాటి అభివృద్ధిని ఆటంకపరచేందుకు [illegible] పెట్టాయి

కృషిక్‌లోక్‌పార్టీ పాత్ర

అయితే ఈ సందర్భంలో ఒక విషయాన్ని స్పష్టంగా చెప్పుకోవాలి ఏమంటే గతంలో, ప్రస్తుత పార్లమెంటు సభ్యుడు శ్రీ ఎన్ జి రంగాగారి నాయకత్వాన వున్న కృషికార్ లోక్‌పార్టీవర్గం (1955లో ఇది కాంగ్రెసులో కలిసిపోయింది) శ్రీ సంజీవరెడ్డి నాయకత్వానికి వ్యతిరేకంగా జరిగే పోరాటంలో ప్రధాన భూమిక వహిస్తోంది ఈ పార్టీకి స్వతంత్రపార్టీగా వ్యవహరించే సంప్రదాయం వుంది సమాజంలో ప్రధానంగా ధనిక రైతాంగానికి, ఇతర వృత్తులవారికీ, అనుకూలంగా వుండే కార్యవిధానాన్నే ఈపార్టీ చేపట్టిందని చెప్పాలి జిల్లాలవారీగా బలమైనది తరతమస్థాయిల్లో వున్నా మొత్తం మీద ఆంధ్రప్రాంతంలోని అనేక జిల్లాల్లో ఈ పార్టీకి ఒక స్వతంత్ర స్థానంవుంది

మాజీ కె ఎల్ పి పార్టీకి వున్న 'స్వతంత్ర ప్రజాపునాది' యొక్క ప్రత్యేక రాజకీయ ప్రాముఖ్యతవుంది ఎందుకంటే, కమ్యూనిస్టు, కాంగ్రెస్ పార్టీలు సమాన ఉజ్జీలుగా వున్న ప్రాంతాల్లో ప్రజాపోరాటాల్లో గానీయండి, లేదా ఎన్నికల పోరాటాల్లో గానీయండి, కె ఎల్ పి పార్టీ వహించే పాత్రకు నిర్ణయాత్మక స్వభావంవుంది 1954లో రాష్ట్రప్రభుత్వంపై శాసనసభలో వచ్చిన విశ్వాసరాహిత్య తీర్మానంపైన కమ్యూనిస్టు పార్టీ తదితర సోదర పార్టీల బలం 80 నుండి సభ్యులవరకు వున్నప్పటికీ, కె ఎల్ పి సహకారంతో నే ప్రభుత్వాన్ని ఓడించడం సాధ్యమైంది అప్పట్లో కె ఎల్ పి కి రాష్ట్ర శాసనసభలో వున్న బలం 15 మాత్రమే అలాగే 1955 మధ్యభాగంలో జరిగిన రాష్ట్ర ఎన్నికల్లో కె ఎల్ పి కమ్యూనిస్టు పార్టీ వ్యతిరేకంగా కాంగ్రెసుతో చేతులు కలపడం వల్లనే ఐక్య కాంగ్రెస్ సంఘటన ఏర్పడ్డానికి దారితీసిందన్న సంగతిని గుర్తుంచుకోవాలి అయితే కమ్యూనిస్టులు ఈ ఎన్నికల్లో అనేక నియోజక వర్గాల్లో 40 నుండి 45 శాతం వరకు ఓట్లను పోల్ చేసుకోగలిగారు

కె ఎల్ పి కి ఇటువంటి 'ప్రజాపునాది' వుండడంవల్ల, ఎటువైపు పడితే అటువైపే మొగ్గు చూపగల స్వభావం వుండడంవల్లనే, ఈ పార్టీ కాంగ్రెస్‌లోని తిరుగుబాటుదార్ల ముఠాల్లో మధ్యస్థంగా వుంటోంది అవిధంగా మున్ముందు వివిధ "తిరుగుబాటుదారుల" భవిష్యత్తును తీర్చిదిద్దడంలోనే కాకుండా రాష్ట్రంలో ఎక్కువ భాగంలో కాంగ్రెస్, కమ్యూనిస్టు పార్టీలు సమాన ఉజ్జీలుగా ముందుకు రావడం వల్ల రాష్ట్ర రాజకీయ జీవితంలో కూడా ప్రధాన పాత్ర వహించుతోంది అందుచేతనే కె ఎల్ పి [illegible], దీర్ఘకాలంగా దానికి సంజీవరెడ్డి నాయకత్వాన వున్న అధికార కాంగ్రెస్ ముఠాతో వున్న తగువులాటలయొక్క స్వరూప స్వభావాల్ని గూర్చి తెలుసుకోవాలంటే దానికి వివరణ అవసరం

కృషికార్ లోక్‌పార్టీకి సిద్ధాంత, రాజకీయ నాయకుడు శ్రీ రంగాగారు ఈయన, ఈయనకు సన్నిహితంగా వుండే కొంతమంది 1930 ఆ ప్రాంతాల్లో జమీందారీ వ్యతిరేక రైతాంగ పోరాటాల్లో పాల్గొన్నారు అఖిలభారత కిసాన్ సభకు ఉన్నమైన కమ్యూనిస్టు పార్టీతోనూ తదితర రాజకీయ భావాలు గల వారితో వారిలో అనేకమంది కలిసి కిసాన్ సభలో పనిచేసినవారేఅయితే 1942 అనంతరం శ్రీ రంగానాయకత్వానవున్న ఈవర్గం కమ్యూనిస్టులనుండి బాగా వేరుపడి పోయి కాంగ్రెసువైపుకు ఎక్కువ మొగ్గు చూపడం ప్రారంభించారు అంతేగాకుండా, ఈపార్టీ ఆ తర్వాత మూడు సంవత్సరాలపాటు (1950 వరకు) ఆంధ్రరాష్ట్ర కాంగ్రెస్‌పార్టీ నాయకత్వాన్ని కూడా చేపట్టగల్గింది

శ్రీ సంజీవరెడ్డి నాయకత్వాన వున్న మంత్రివర్గమూ దానివారి ముఠా వర్గంలో కె ఎల్ పి వారిని కాంగ్రెస్ పార్టీలో ప్రధాన స్థానాలనుండి గెంటివేయడం జరిగింది దరిమిలా 1951 జనరల్ ఎన్నికలకు ముందు శ్రీ రంగా, ఆయన అనుయాయులు కాంగ్రెసునుండి వైదొలగి కృషికార్ లోక్ పార్టీ నొకదాన్ని నెలకొల్పారు కాంగ్రెస్ వ్యతిరేక విధాన ప్రాతిపదికపైనే వారు ఎన్నికల్లో నిలబడ్డారు కాని ఎన్నికల అనంతరం, మద్రాసు రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వానికి [illegible] రోజుల్లో కాంగ్రెసు నాయకత్వం కె ఎల్ పి నాయకత్వపు కమ్యూనిస్టు వ్యతిరేకతను అవకాశంగా తీసుకొని కె ఎల్ పి తో పొత్తు కుదుర్చుకున్నది

తిరిగి 1953 లో ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రం ఏర్పడ్డంతో కె ఎల్ పి. సంజీవరెడ్డి నాయకత్వానవున్న అధికార ముఠాకు మధ్య తగాదాలు మరింత నగ్నంగా బయటపడి, 1954 లో మంత్రివర్గ పతనానికి బీజం వేశాయి అప్పుడు కె ఎల్ పి శాసనసభ్యులు కమ్యూనిస్టు సభ్యులతో కలిసి విశ్వాసరాహిత్య తీర్మానానికి అనుకూలంగా ఓటువేశారు అలాగే 1955 నాటి ఎన్నికల్లో అధికారపార్టీవారు మరోసారి తీవ్రమైన ఓటమిని ఎదుర్కోవలసి వచ్చింది. అప్పుడు కాంగ్రెసు నాయకత్వం "కాంగ్రెసు ప్రజాతంత్ర ఐక్య సంఘటన" అనే పేరుతో కె ఎల్ పి ని బుజ్జగించి దగ్గరకు చేర్చుకుంది

కాంగ్రెసు "ఐక్యసంఘటన'లో స్పర్ధలు

1955 ఎన్నికల్లో "కాంగ్రెసు ఐక్యసంఘటన"కే విజయం లభించింది రాష్ట్రశాసనసభలో కాంగ్రెసు ఎక్కువ మెజారిటీ సంపాదించింది శాసనసభలో ప్రజాతంత్ర ప్రతిపక్షబలం తగ్గిపోయింది అయితే ప్రతిపక్షాలకున్న ప్రజాబలం మాత్రం శాసనసభలో ప్రతిబింబితం కాలేదు ప్రతిపక్షాలకు కాంగ్రెసు కన్నా ఎక్కువ ఓట్లు వచ్చాయి అప్పట్లో ఆంధ్ర రాజకీయాలు క్లిష్ట రూపంలో వున్నప్పుడు శ్రీ సంజీవరెడ్డి తన వర్గాన్ని పైకి తెచ్చేందుకు తెలివిగా కృషిచేశారు 1955 ఎన్నికల్లో అనేకమంది 'స్వతంత్రులు' తప్ప కొమ్ముకాయాదని అప్పట్లో వెల్లడయింది ఈ సత్యాన్ని శ్రీ సంజీవరెడ్డిగారూ ఎదుర్కోవలసి వచ్చింది. ఆ తర్వాత ఎన్నికల అనంతరం సంజీవరెడ్డి బలపర్చిన స్వతంత్ర శాసనసభ్యులంతా 'సమైక్యపార్టీ' గా వ్యవహరించ సాగారు కొంతకాలం శ్రీ గోపాలరెడ్డి క్రింద ఉపముఖ్యమంత్రిగా వ్యవహరించడానికి సంజీవరెడ్డి అంగీకరించారు కాని అప్పటికీ కె యల్ పి తో ఈయనకు భేదాభిప్రాయాలు సమసిపోలేదు రాయలసీమ ప్రాంత 'దీనబంధు' వ్యవహరించ సాగారు కొన్ని సమయాల్లో కె ఎల్ పి ని దెబ్బతీయడానికి శ్రీ ఓబుల్‌రెడ్డి గారిని చేర్చుకోవడంద్వారా మంత్రివర్గంలో తమకు కూడా ఎక్కువ సభ్యత్వం కావాలన్న కె ఎల్ పి. డిమాండును ఎదుర్కొనడంలోను శ్రీ సంజీవరెడ్డి నిపుణత అధికార రాజకీయపన్నాగాలన్ని వాడానికి కూడా వెనుతీయలేదు

1955 ఎన్నికలకు, 1956 నాటి ఆంధ్రప్రదేశ్ అవతరణ మహోత్సవానికి మధ్యనున్న 18 నెలల కాలంలోను శ్రీ గోపాలరెడ్డిని ముఖ్యమంత్రి పదవి నుండి దింపడమేగాకుండా, మంత్రివర్గంలో ఇద్దరేఇద్దరు కె ఎల్ పి గ్రూపుకు చెందిన శ్రీ లచ్చన్న, శ్రీ ఓబుల రెడ్డిగార్లను మంత్రివర్గం నుండి తొలగించడంలో కూడా సంజీవరెడ్డి, ఆయన వర్గం వారూ విజయం సాధించారు

ఆవిధంగా తిరిగి సంజీవరెడ్డి నాయకత్వాన వున్న కాంగ్రెసు వర్గానికి, రంగా నాయకత్వానవున్న కె ఎల్ పి గ్రూపుకీ మధ్య బహిరంగంగానే స్పర్ధలు, కొట్లాటలు, వివాదాలు పెరిగిపోవడానికి మార్గం ఏర్పడింది "ఐక్య కాంగ్రెసు"లో వచ్చిన ఈ పరిణామాలు ప్రభావం పార్లమెంటు సభ్యుల ఎన్నికలోను, కాంగ్రెసు అభ్యర్థులను పోటీకి నిలిపించే యత్నంలోను, ఇంకా ఇతర విషయాల్లోను, 1957 ఎన్నికల సమయంలో కనపడింది కాని పార్లమెంటు సీటుకు రంగా కూడా పోటీ చేయడంవల్ల ఆయన అభ్యర్థిత్వానికి అధికార కాంగ్రెసువర్గం సహాయాన్ని పొందడానికి, ఆయన విజయంకోసం ఎన్నికల సమయంలో ఈ విభేదాల్ని తాత్కాలికంగా పక్కన పెట్టవలసి వచ్చింది

1957 జనరల్ ఎన్నికల అనంతరం రెండుగ్రూపుల మధ్య కొట్లాటలు యింకా ఎక్కువ వాదోద్వాదాలు ఎన్నికల అనంతరం జరిగిన అనేక ఉప ఎన్నికల్లో కె ఎల్ పి గ్రూపువారు తమ నైతిక బలాన్నంతటినీ అధికార కాంగ్రెసు పక్షం అభ్యర్థులకు వ్యతిరేకంగా వుపయోగించి, కమ్యూనిస్టులతో పాటు స్వతంత్ర అభ్యర్థుల్ని బలపర్చి, వారి విజయానికి హృదయపూర్వకంగా కృషిచేశారు అలాగే గ్రామ, పట్టణ, జిల్లా స్థాయిల్లో జరిగిన అనేక స్థానిక ఎన్నికల్లోకూడా అధికార కాంగ్రెసు నిలబెట్టిన అభ్యర్థులకు వ్యతిరేకంగా ప్రజాతంత్ర ప్రతిపక్ష శక్తుల విజయానికి కె ఎల్ పి కృషిచేసిన సంఘటనలుకూడా వున్నాయి రాజ్యసభ, రాష్ట్ర శాసనమండలికి జరిగిన ఎన్నికల్లో కూడా ఈ విభేదాలు బాహాటంగా బయటపడ్డాయి ఫలితంగా కొంతమంది అధికార

(మిగతా 4వ పేజీలో)

క్యూబా ప్రజా విప్లవంలో వివిధ దశలు

డాలర్‌మార్కు 'ప్రజాస్వామ్యా'నికి వ్యతిరేకంగా లాటిన్ అమెరికన్ దేశాల చైతన్య స్రవంతి

> "దేశ ప్రజల్ని పీల్చి పిప్పిచేసి బికారులుగా తయారు చేస్తూ అమెరికా డాలర్ మార్కు 'ప్రజాస్వామ్య' బలి పీఠానికి ఆహుతి చేయ ప్రయత్నిస్తున్న అమెరికన్ సలస ఆర్థిక విధాన విషదంష్ట్రలనుండి విముక్తి పొందనిదే క్యూబా సర్వతంత్ర స్వతంత్ర దేశం కానేరదు"
>
> [ప్రఖ్యాత క్యూబన్ సాంఘిక శాస్త్రవేత్త ఫెర్నాండో ఓర్టిజ్]

ఇంతకాలం 'గుట్టుగా' ప్రజల [illegible] లాటిన్ (దక్షిణ) అమెరికాదేశాలు నేడు ఒక్కటొక్కటే అమెరికా గుత్త పెట్టుబడిదారులు తమ్మిన ఉచ్చుల్ని త్రెంచుకొని ప్రయత్నిస్తున్నాయి గుత్తాధికారంపోయి సమస్త ప్రజానీకం సుఖించే రోజుకోసం ఎదురుచూస్తున్న ప్రపంచ ప్రజలకు, అభ్యుదయ వర్గాలకు ఈ పరిణామాలు ఒక శుభసూచకంగా గోచరించాయి

దాదాపు 22 సంవత్సరాలపాటు నియంతృత్వాధికారం చెలాయించిన క్యూబా అధ్యక్షుడు బాటిస్టా ఇటీవల ఉగాదినాడు పదవీభ్రష్టుడు కావడం ఇటీవల సంవత్సరాలలో నియంతృత్వానికి వ్యతిరేకంగా దక్షిణ అమెరికా జాతీయ ప్రజాతంత్రశక్తులు జరుపుతున్న స్వాతంత్ర్య పోరాటానికి మరో విజయమనే చెప్పాలి

1955 నుండి దక్షిణ అమెరికా దేశాల్లో తొమ్మిది నియంతృత్వ ప్రభుత్వాలు పతనమొందాయి అవి యివి 1955 లో అర్జెంటైనా నియంత జువాన్ డి పెరాన్ దేశబహిష్కారం, 1956 ఎన్నికల్లో, అమెరికా ఒత్తిడి ద్వారా అధికారం సంపాదించిన సాల్వడార్ నియంత ఆస్కార్ సోరియో ఘోరపరాజయం, హైతీ నియంత పాల్ మగ్లోరియా, పెరూ నియంత మాన్యుయెల్ ఓడ్రియా పతనం 1956 లో నికరాగ్వా నియంత [illegible] వధ, 1957లో గౌతమాలా పాలకుడు కార్లోస్ అర్మాస్ హత్య, వెనిజులాను పది సంవత్సరాలపాటు తన పదఘట్టన క్రింద అణచిన నియంత మార్కోస్ పెరెజ్ జిమెనెజ్ దేశబహిష్కారం, ఏడు సంవత్సరాల క్యూబా ప్రజల నిరంతర పోరాటానంతరం ప్రస్తుత క్యూబా నియంత బాటిస్టా పతనం ఈ నియంతృత్వ పాలనల చెరకు ప్రత్యక్షంగానో,

ఎ. బి. కె. ప్రసాద్

పరోక్షంగానో అమెరికన్ గుత్తవర్గాలు పాత్ర వహిస్తూనే వచ్చాయనేది జగద్విదితం బాటిస్టాకూడా క్యూబా ప్రజలపై సాగించిన నియంతృత్వ విధానాలకు కూడా అమెరికా అండదండ లున్నాయన్న విషయం ఈ క్రింది విషయాలవల్ల విశదమవుతుంది

క్యూబా సంపద

దక్షిణఅమెరికాదేశాల్లో క్యూబా ఒక చిన్నదీవి వైశాల్యం 1,14,500 చదరపు కిలోమీటర్లు జనాభా దాదాపు 60 లక్షలమంది వుంటారు దీవి చిన్నదైనా సహజసంపద అపారం ప్రపంచంలో యినుము ఖనిజాలు లభించే ప్రాంతాలలో క్యూబా 4వ స్థానం ఆక్రమిస్తోంది. అలాగే మాంగనీసు, క్రోమియమ్, నికెల్, రాగి, బాక్సైట్, తదితర ప్రధాన ఖనిజ పదార్థాలు కూడా ఇక్కడ లభిస్తుంటాయి అంతేకాదు రకరకాల విలువైన చెట్లకు క్యూబాదీవి ప్రసిద్ధి 1492 లో దీన్ని కొలంబస్ కనిపెట్టినప్పుడు ఈదీవిని "మానవుడింతవరకు కని విని ఎరుగని మనోహరసుందర నందనవనం"గా చిత్రించాడు.

క్యూబా అపార సంపదలో పంచదార ప్రముఖపాత్ర వహిస్తోంది దేశం మొత్తం సాగుభూమిలో సగానికి పైగా చెరకుతోట లున్నాయి పంచదార ఉత్పత్తి, ఎగుమతులలో ప్రపంచంలో దీనిదే అగ్రస్థానం క్యూబా జాతీయాదాయంలో 90 శాతం పంచదార ఉత్పత్తివల్ల లభ్యమవుతుంది అలాగే దేశం ఎగుమతుల ద్వారా వచ్చే లాభాల్లో 85 శాతం పంచదార ఎగుమతులవల్లనే.

అమెరికన్ గుత్తవర్గాల కన్నుకుట్టింది

ఇంతటి మహాసంపదను దోచుకొనేటానికే బుద్ధి అమెరికన్ గుత్తవర్గాలకు కలిగింది మొత్తం దక్షిణ అమెరికా దేశాల్లోని (20 దేశాలు) అమెరికా గుత్త పెట్టుబడుల్లో క్యూబాది తృతీయస్థానం క్యూబాలో వున్న అమెరికన్ పెట్టుబడులు మొత్తం 100 కోట్ల డాలర్లకు పైనే వుంటుంది ఈ మొత్తంలో సగంపైగా నియంత బాటిస్టా పాలనలో పెట్టిన పెట్టుబడులే పైగా, ఎగుమతిలాభాలపైన పన్నులు విధించకుండా అమెరికన్ పెట్టుబడిదార్లకు రక్షణ కల్పిస్తూ 1951 ఆ ప్లాలో ఒక ఉత్తర్వు ప్రకటించాడు క్యూబా జాతీయార్థిక రంగానికి ప్రధానమైన పంచదార పరిశ్రమని అమెరికన్ గుత్తవర్గాలు చేజిక్కించుకున్నాయి క్యూబా వస్తు ఒకే ఒక మార్కెట్టు అమెరికా ఒక్కటే అవడంవల్ల గుత్తవర్గాలు ఎగుమతుల ధరల్ని తమ అతిక్రమించినట్లు నిర్ణయించడం, తన యిష్టంవచ్చినట్లు దిగుమతుల్ని పంపడం పరిపాటైపోయింది ఈ ఒక్క పరిశ్రమే కాదు, విద్యుచ్ఛక్తి, రవాణా, రవాణా, గనుల పరిశ్రమల్లో కూడ అమెరికన్ గుత్తాధిపతుల ప్రాబల్యం నానాటికీ పెరిగిపోయింది. ఒక్క గత 5 సంవత్సరాలలోనే క్యూబానుండి అమెరికన్ గుత్తవర్గాలు 75 కోట్ల డాలర్లను ఉత్తరాన (అమెరికా)కి తరలించుకుపోయాయి అలాగే ఇనుము గనుల నంతా "బెదల్ హెమ్ స్టీల్ కార్పొరేషన్", నికెల్ గనుల్ని "రేనాల్డ్స్ మెటల్స్ కంపెనీ, ఫ్రీపోర్ట్ సల్ఫర్ కంపెనీ"లు, టెక్సాస్, "ఎస్సో స్టాండర్డ్ ఆయిల్ కంపెనీలు" గుత్త గొన్నాయి

ఆవిధంగా క్యూబా ప్రజల్ని, వారి సంపదను దోచుకొంటూ తమ గుత్తాధికారాన్ని పదిలపరచుకొనేందుకు అనువుగా అమెరికన్ సామ్రాజ్యవాదులు గత కొన్నిదశాబ్దాలుగా క్యూబా ప్రజలపై ఒక నియంత పరిపాలనను ప్రోత్సహించి [illegible] ఫలితంగా ఒక వైపున విదేశ గుత్తవర్గాలు, మరో వైపున వారితో మిలాఖత్ అయిన దేశీయవ్యాపార వర్గాలు కలిసి చేసే దోపిడీలో అధికసంఖ్యాక ప్రజానీకం అష్టకష్టాలకు లోను కావలసి వస్తోంది 20 లక్షలమంది (వ్యవసాయకూలీలతో సహా) గ్రామీణ ప్రజానీకంలో 6 లక్షలమంది పూర్తిగాగాని, లేదా కొంతకాలంగాని నిరుద్యోగబాధకు గురికాకపోవడంలేదు ఇక చెరకు తోటల్లో పనిచేసే కార్మికులకు సంవత్సరంమొత్తంమీద నాలుగు, ఆరు నెలలకంటే ఎక్కువ పని దొరకదు మిగతాకాలం పొట్ట చేత పట్టుకుని కూలికోసం గాలించవలసిందే

ప్రజల వ్యతిరేకత

ఇన్నివిధాల దోపిడిని భరించలేని క్యూబా ప్రజలు బాటిస్టా నియంతృత్వానికి వ్యతిరేకంగా తిరుగుబాటు

(మిగతా 4వ పేజీలో)

కుష్టు స్థాపితము 1920 బొల్లి
మేహపాడ చర్మ
వ్యాధులకు
గ్యారంటీచికిత్స
కెల్లాగుడుచితము
రెడ్డి అండ్ కో. [illegible]
శ్రీకృష్ణాశ్రమము
గోపాలపురం. (తూ|గో. జిల్లా)

Guaranteed
RADIUS
Quality
PENS
HUKAMCHAND RAJARAM PARTAP
9, MIRCHI GALLY JUMMA MASJID BOMBAY 2


జెరాడ్ రేడియో
తయారు చేయువారు:
జెరాడ్ ఎలక్ట్రానిక్ ఇండస్ట్రీస్
17 హంటర్స్‌రోడ్ మద్రాస్ 7
అధరైజ్డ్ డీలర్లు:
యం. వి. భద్రయ్య & కో
ప్రకాశంరోడ్ విజయవాడ 2.
గణేశ్ కంబైన్సు
కొత్తపేట, - మచిలీపట్నం

సుఖాంత చలన చిత్రము

దగు తక్షణం ఆగిపోయింది
నా దగు చాలా ఎక్కువైంది మరణించెద నని కొన్నాను పతి మైన పదివేలను గొంతు మరియు గుండె విశ్లైన పెప్సు పెకెకోసం నా మందుల వ్యాపారి వద్దకు వెళ్లాను ఈ రుచిమైన పెప్సు విక్లను చప్పరించు చుండగా, నా దగు మాయమై పోయింది
24 గంటలలో ఆ దరిగమనకల అవిరయ క్రిములన్నిటిని ధ్వంస పర్చినవి ఇప్పుడు నేను గొంతు మరియు గుండె విక్లైన పెప్సును ఎల్లప్పుడూ దగిరు రుకు టున్నాను
పెప్స్
గొంతు మరియు గుండె విక్లను దగులు రొమ్ము పడిశేమునకు గొంతు నొప్పులు ఇయబడు మందుల వ్యాపారులందరి వద్దను దొరకును
ఇ. ఆ. ఫుల్‌ఫోర్డ్ (ఇండియా) ప్రైవేట్ లి.,
పోర్ ఏజంట్లు: దాదా & కో
86, నైనియప్పనాయక్ వీధి మద్రాస్ 1

కాంగ్రెసుపార్టీలో స్పర్థలు

(1వ పేజీ తరువాయి)

కాంగ్రెసు అభ్యర్థులు ఓడిపోయారు. కె ఎల్ పి సహాయంతో కాంగ్రెసుకు వ్యతిరేకంగా నిలబడ్డ వ్యక్తులు, కాంగ్రెసులోని కతికర "తిరుగుబాటు దార్లు" గెలుపొందారు. ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కార్యవర్గంలో 1950 నుండి 1958 వరకు అంటే ఎనిమిది సంవత్సరాలుగా సంజీవరెడ్డి వర్గానికి కె ఎల్ పి వర్గానికి సాగుతున్న కుమ్ములాట ఫలితంగా ఇప్పుడు మరోసారి కె ఎల్ పి కాంగ్రెసునుండి బయటపడే స్థితిలో లేదా కాంగ్రెసుకు ఉద్వాసన చెప్పవలసిన స్థితిలో వుంది.

కె ఎల్ పి కేటికి కమ్యూనిస్టు వ్యతిరేక, కాంగ్రెస్ అనుకూల సిద్ధాంత విధానాలు చేస్తున్నప్పటికీ ఇటీవల కె ఎల్ పి నాయకత్వం ఆంధ్రలోని కమ్యూనిస్టుపార్టీ [illegible] విధానాలు, చూపిన వ్యతిరేకత ఫలితంగా కొంత మార్పు వచ్చిందనే చెప్పాలి. కె ఎల్ పి లోని కొందరు కాంగ్రెస్ అగ్రనాయకులు ఆంధ్రలోని కమ్యూనిస్టుపార్టీ బలాన్ని, అటు ప్రభుత్వంలోను, కాంగ్రెస్ పార్టీలోను పదవులలోనుండి కాంగ్రెస్ అధిష్టాన వర్గంతో చేసే పోరాటాలు సాగించేందుకు వినియోగించుకోజూస్తున్నారు. ఇదిలావుండగా కాంగ్రెస్ అధిష్టాన వర్గం కాని, ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కార్యవర్గం కాని, ముఖ్యంగా కమ్యూనిస్టు కాంగ్రెస్ పార్టీల మధ్య బలాబలాల పోటీ ఏర్పడ్డప్పుడు కమ్యూనిస్టు పార్టీకి వ్యతిరేకంగా కూడదు కె ఎల్ పి, దాని నాయకులు రంగా కాంగ్రెసుతో సహకరించవచ్చుననే ధీమాతో ఆశను పెట్టుకున్నారు. ఏమంటే కె ఎల్ పి, దాని నాయకత్వమూ పూర్తిగా కమ్యూనిస్టు వ్యతిరేకత చూపేవారు కాబట్టి ఎట్టి క్లిష్ట పరిస్థితుల్లోనూ వారు కమ్యూనిస్టులతో చేతులు కలపరని వీరు భావిస్తున్నారు. అందుచేతనే తమ [illegible] అంగీకరించని పక్షంలో కమ్యూనిస్టులతో కలవటానికి తాము వెనుదీయబోమని కె ఎల్ పి ప్రతినిధులు చేసే బెదిరింపుల్ని కాంగ్రెస్ నాయకత్వంగాని, అటు పరిస్థితుల్ని ప్రజలుగాని అంతగా పట్టించుకోవటం లేదు.

సంక్షోభంలో చిక్కుకున్న కాంగ్రెస్

కె ఎల్ పి అగ్రనాయకులలో ఒకరైన శ్రీ గౌతు లచ్చన్నగారిని కాంగ్రెసునుండి తొలగించి ఇప్పటికి సంవత్సరం పైగా గడచింది. శ్రీ లచ్చన్న శ్రీ రంగాకు కుడిభుజం. శ్రీ లచ్చన్నమీద ఏ కట్టిచర్య తీసుకోవడానికి కాంగ్రెసు అధిష్ఠానవర్గం తటపటాయిస్తూ, 'వేచిచూడు' విధానాన్ని అవలంబిస్తోంది. కాంగ్రెస్ "తిరుగుబాటుదార్ల"కు అగ్రనాయకుడు డాక్టర్ చెన్నారెడ్డిగారిని, ప్రదేశ్ కాంగ్రెసు కమిటీ శాసనసభ కాంగ్రెసుపార్టీ నుండి తొలగించింది. అధిష్ఠానవర్గాన్ని, దాని [illegible] ఘాటుగ విమర్శిస్తూ యిటీవల హైదరాబాదులో సమావేశమైన "తిరుగుబాటుదార్ల" సమావేశంలో పాల్గొన్నారనే పేరిట వీరి పై మోపిన నేరం ఏమైనప్పటికీ ఒకవైపు ఒకరి తర్వాత ఒకర్ని తొలగించే విధానాన్ని చేపట్టిన కాంగ్రెస్ నాయకత్వ ఎత్తుగడలు మరోవైపు తమకు అనుకూలంగా కేంద్ర కాంగ్రెస్ నాయకత్వం తోడ్పాటుకోసం అర్రులుచాస్తున్న "తిరుగుబాటుదార్ల" నాయకుల విధానమూ యింకెంతోకాలం సాగవు.

ఇటీవల హైదరాబాద్ సమావేశంలో ఆమోదించిన తీర్మానానికి "తిరుగుబాటుదార్లు" కట్టుబడివుండి, దాన్ని అమలు జరపడంలో మరింత ముందుకుపోతే కాంగ్రెస్‌లో సంక్షోభం తీవ్రరూపం దాలుస్తుంది. తప్పదు. అలాగాక తీర్మానాన్ని అమలు జరపని పక్షంలో "తిరుగుబాటుదార్లు" ప్రజలముందు పలచబడి పోతారు. ఇంతవరకూ తమకు అనుకూలంగా వుంటున్న వర్గాలు కూడా తమని విడిచిపెట్టి పోయే ప్రమాదాన్ని కె ఎల్ పి ఎదుర్కోవలసివస్తుంది.

కె ఎల్ పి విధానాలు

ఇంతకుముందు వివరించినట్లుగా కె ఎల్ పి నాయకత్వం ధనికరైతు, చిన్న భూస్వామ్య వర్గాల ప్రాతినిధ్యం వహిస్తోందని చెప్పాలి. అలాగే కొంతమంది బడా భూస్వాములూ కూడా కె ఎల్ పి ని అన్నివిధాలా బలపరుస్తున్నారు. పైకిమాత్రం భూమికి గరిష్ఠపరిమితిని పెట్టు బలపరుస్తున్నారు. కాని ఇతర వర్గాలను ముట్టక కేవలం భూస్వామ్య వ్యవసాయాలపైన గరిష్ఠపరిమితిని విధించడం ఏమిటని వారు ప్రశ్నిస్తున్నారు. అలాగే ప్రణాళికాసంఘం సూచించిన పరిమితికంటె ఎక్కువ పరిమితిని వారు కోరుతున్నారు. రైతాంగం లాభంకోసం కె ఎల్ పి అన్ని రకాల సర్వీసు సహకార సంఘాల్ని అభిలషిస్తోంది. కాని ప్రభుత్వం చెప్తున్న సహకార వ్యవసాయ విధానానికి పూర్తి వ్యతిరేకతను వ్యక్తంచేస్తోంది. ఆ విధంగా భూమిపై వ్యక్తిగత రైతుల స్వామ్య వ్యవస్థనే 'సర్వోత్కృష్టమైనదిగా ఎంచుతోంది.

ప్రజలు ముందుకి వచ్చేకొద్దీ కె ఎల్ పి వారు వ్యవసాయ కార్మికులకు కనీసవేతనాలు ముట్టజెప్పాలని ఒకవైపున చెపుతారు. కాని వాస్తవానికి ఆచరణలో ఈ వర్గంయొక్క [illegible] ఈ పార్టీకి ఏమీ పట్టదు. అలాగే ఆహార పదార్థాలకు, ఇతర వ్యవసాయోత్పత్తి పదార్థాలకు ఎక్కువ ధరలు రావాలని ఒకవైపున చెపుతూనే వుంటారు. కాని ఆచరణలో మాత్రం ఆహారధరలు ఎక్కువలుంటున్న సమయంలో కష్టించి పనిచేసే, ఆకలితో అలమటించేవారి బాధలు పట్టించుకోకుండా వుంటారు.

ఆవిధంగా, భారతదేశంలో ప్రస్తుత పరిణామదశలో ప్రధానమైన వ్యవసాయ సమస్యకు సంబంధించినంతవరకు కె ఎల్ పి నాయకత్వం ప్రజా ఒత్తిడివల్ల కాంగ్రెస్ ప్రభుత్వం తప్పనిసరిగా అంగీకరించాల్సివచ్చిన పద్ధతుల్లో కొన్నింటిని వ్యతిరేకిస్తోంది. అదే సమయంలో కమ్యూనిస్టులతోను, ఇతర వామపక్షాలతోను విభేదిస్తోంది. ప్రజాస్వామ్యం యొక్క సాంఘిక, ఆర్థిక ప్రయోజనాల్ని, ఇతర ప్రయోజనాల్ని పూర్తిగా అలక్ష్యం చేస్తూ ధనిక రైతులతోను, చిన్న తరహా భూస్వామ్య వర్గాలతోను కలిసి పాత్ర వుండడంవల్ల కె ఎల్ పి కాంగ్రెస్ మతవాద నిబంధనలకు, [illegible] ఒక అడుగు వేయాల్సివస్తోంది. ఫలితంగా రాష్ట్రంలోని కమ్యూనిస్టులు ఇతర వామపక్ష ప్రజాతంత్ర శక్తులనుండి వారికి దూరం కావలసిపోతుంది.

పైన పేర్కొన్న కారణాలవల్ల కె ఎల్ పి నాయకత్వం కాని, కాంగ్రెసులోని ఇతర తిరుగుబాటుదార్ల ధోరణిగాని ఆంధ్రప్రదేశ్‌లోని ప్రజాతంత్ర ఉద్యమ ప్రయోజనాలకు తోడ్పడదు. అలాగే ఆంధ్ర కాంగ్రెసులోని సంజీవరెడ్డి వర్గంయొక్క గుత్తాధికారాన్ని బలహీనపరచి, ఓడించడానికి జరిగే పోరాటంలో కె ఎల్ పి కి ఈ 'అభివృద్ధి' ఏమాత్రం పొసగదు.

భవిష్యత్తు

1955 లో ఏర్పడిన "కాంగ్రెస్ ఐక్యసంఘటన" దాని భవిష్యత్తు, కె ఎల్ పి దాని కార్యవిధానం, ఆంధ్ర రాజకీయాలపై వాటి ప్రభావం వచ్చే నెల్లలోనూ, సంవత్సరాల్లోనూ ఏయే రూపం ధరించనున్నాయో ఇప్పుడే చెప్పడం కష్టం. కాని ఒక విషయంమాత్రం స్పష్టం. ఏమంటే కాంగ్రెస్‌కు బయటవున్న ప్రజాతంత్ర ఉద్యమానికి సంబంధించినంతవరకు "ఐక్య సంఘటన"గా చెప్పబడుతున్న కాంగ్రెస్ పార్టీలో వచ్చిన చీలికలు, విభేదాలు, వాటివల్ల [illegible] పరిశీలించినప్పుడు ఆచరణలో ఒక రకమైన అభ్యుదయ తరహాను కల్గివున్నాయి.

ఈ 'ఐక్య కాంగ్రెస్'లో దాదాపు అందరూ పెద్దపెద్ద భూస్వాములు, జమీందార్లు, జాగీర్దార్లు, మత సంబంధమైన వారు, స్వార్థపరవర్గాలే. అటువంటి ఈ కాంగ్రెస్ రాష్ట్ర శాసనసభలో తమకున్న అధిక సంఖ్యాబలంతో అధికారం చెలాయిస్తోంది. ప్రజాతంత్ర అభ్యుదయోద్యమాలు, పార్టీ సంగతి అలావుంచితే, ఈ "ఐక్య కాంగ్రెస్" రాష్ట్రంలోని సాధారణ ఆరోగ్యకర ప్రజాతంత్ర పరిణామాలకే పెద్ద విఘాతంగా తయారైంది. అందుచేత ఈ "ఐక్య కాంగ్రెస్" విచ్ఛిన్నం అవుతుందంటే విచారించాల్సిన పని లేదు.

ప్రజా జీవనానికి సంబంధించిన వివిధరంగాల అభివృద్ధికి, ప్రజాస్వామ్య వికాసానికి పెద్ద అవరోధంగా కేవలం [illegible] మీద కాంగ్రెసుపార్టీ గుత్తాధికారాన్ని చెలాయిస్తోంది. అనేకవిధంగా [illegible] ప్రజల్ని [illegible] బలముంచి, రాష్ట్ర శాసనసభలో పెద్ద మెజారిటీగల కాంగ్రెస్ గుత్తాధికారం లక్షలాది శ్రామికప్రజలప్రయోజనాల్ని లక్ష్యపెట్టకపోవడం భూస్వామ్య ముఠాల వ్యవహారాలకు [illegible]. ఏదో ఒక రూపంలో ఈ గుత్తాధికారానికి చిల్లుపడటం, శాసనసభలో బయట కూడా ప్రజాతంత్ర ప్రతిపక్షం బాగా బలపడటం ప్రజాస్వామ్యాన్ని, ప్రజాసంక్షేమాన్ని కాంక్షించే వారందరికి హర్షం కలిగిస్తుంది.

ఇదే సమయంలో ప్రస్తుత దశలో ఆంధ్రలోని కమ్యూనిస్టులు కాంగ్రెసులోని "తిరుగుబాటుదార్ల"తో పొత్తు కలుపుకోవాలని కోరుకోవడమూలేదు. అలాగే రాష్ట్రంలోని పరిణామాల పట్ల, ప్రజాతంత్ర ఉద్యమాలపట్ల తమకేమీ పట్టనట్లు వుండజాలరు. ప్రతి సమస్యపైన ఈ తిరుగుబాటుదార్ల పట్ల ఎటువంటి దృక్పథాన్ని అవలంబించాల్సి వుంటుందో కమ్యూనిస్టులు నిర్ణయించుకోవాల్సి వుంటుంది. ఇదే సమయంలో శ్రామిక ప్రజానీకంయొక్క, సాధారణ ప్రజలందరియొక్క తక్షణ ప్రయోజనాల్ని, దీర్ఘకాల ప్రయోజనాల్ని కమ్యూనిస్టు పార్టీ దృష్టిలో వుంచుకుంటుంది.

"ఐక్యకాంగ్రెస్"లోని అనేక గ్రూపుల నాయకులు పెంచి పోషించిన ప్రాంతీయ, కుల, ఇతర సంకుచిత భావాలకు వ్యతిరేకంగా కమ్యూనిస్టులు తీవ్రమైన రాజకీయ సిద్ధాంత పోరాటాన్ని నడుపవలసివుంది. దీనితప్ప ఐక్యప్రజాఉద్యమాల్ని, పోరాటాల్ని నిర్మించడంగాని, రక్షించడంగాని సాధ్యంకాదు. ఐక్యప్రజాతంత్రోద్యమ బలం, దాని పెరుగుదలే ఆంధ్రలోని కాంగ్రెస్ గుత్తాధికారానికి గండికొట్టగల్గుతుంది.

(న్యూఏజ్ మాసపత్రిక జనవరి సంచికనుండి)

దక్షిణ భారత ఫిలిం నిర్మాతలలో ప్రముఖులైన శ్రీ నాగిరెడ్డి శ్రీ యస్ యస్ వాసన్, శ్రీ ఎ వి మెయ్యప్పన్ 8 1 59 వ ఢిల్లీలో ఫిలిం పరిశ్రమకు సంబంధించిన ముడిఫిల్ము పంపక విషయంలో కలుసుకున్నప్పటి చిత్రం

క్యూబాలో ప్రజా విప్లవం

[3వ పేజీ తరువాయి]

ప్రారంభించారు. గత రెండు సంవత్సరాలుగా యువకులైన ఫిడేల్ కాస్ట్రో నాయకత్వాన తిరుగుబాటు ఉధృతరూపం ధరించింది. "బాటిస్టా గద్దె నెక్కడంతో క్యూబా ఒక యుద్ధరంగంగా మారింది. పైగా నీచమైన కృత్య చర్యలు, దోపిడీలు నిత్య జీవితంలో భాగమైనాయి" అని ఒక మెక్సికన్ పత్రిక చేసిన వ్యాఖ్య అక్షరాలానిజం. బాటిస్టా సైన్యాలకు అమెరికన్ సైనికాధికారుల శిక్షణ వుంది. ప్రజాపోరాటాన్ని అణచేందుకు బాటిస్టా అమెరికన్ ఆయుధాల్ని ఎడాపెడా తెప్పిస్తున్నాడు. ఒక వైపున ప్రజలు ఆకలిబాధతో, నిర్భర దారిద్ర్యంతో అలమటిస్తూంటే, మరోవైపున బాటిస్టాముఠా లాభాలు ఆర్జించసాగారు. అనేక అమెరికన్ కంపెనీలకు లాభప్రదమైన అవకాశాల్ని, దోపిడీ హక్కుల్ని కలుగ జేసినందుకుగాను ఒక్క బాటిస్టాకే 6 కోట్ల డాలర్లధనం ముడుపుగా ముట్టిందని అమెరికన్ పెట్టుబడిదార్ల పత్రికైన "బిజినెస్‌వీక్" వ్రాసింది.

ప్రతిపక్షాల మధ్య అనైక్యత వల్ల కలిగిన నష్టం

ఇంతకాలంగా దేశంలోని ప్రతిపక్షాల మధ్య ఐక్య కార్యాచరణ లేకపోవడం వల్లనే బాటిస్టా ప్రభుత్వం అమెరికన్ సామ్రాజ్యవాదుల అండతో, గద్దెపై వుండగలిగింది. [illegible] ఆవకాశంగా తీసుకొని ఇంతవరకూ బాటిస్టా ముఠా పరిపాలన కొనసాగిస్తూ వచ్చింది. ఒక్క 1957 సంవత్సరంలోనే, బాటిస్టా ముఠా 200 మంది ప్రముఖ ప్రజాతంత్ర వాదుల్ని తన పొట్టన పెట్టుకుంది.

కాస్ట్రో నాయకత్వంలో లోపాలు

అయితే కాస్ట్రో నాయకత్వాన సాగుతున్న ప్రజాతంత్రం ఉద్యమం అభివృద్ధి చెందసాగింది. కాని దాని అభివృద్ధికి తగ్గ నిర్దిష్టమైన రాజకీయ విధానాన్ని కాస్ట్రో రూపొందించలేకపోయారు. బాటిస్టా నియంతృత్వ నిర్మూలనకోసం కాస్ట్రో పోరాడిన మాట వాస్తవమే. అయితే క్యూబా శ్రామికప్రజల దుర్భరజీవిత పద్ధతుల్లో మౌలికమైన మార్పు తీసుకురావటానికి అనువైన సాంఘిక సంస్కరణలు చేపట్టే ఆశను ప్రజలకు వాగ్దానం చేయలేకపోయాడు.

కమ్యూనిస్టుపార్టీ పాత్ర

వాల్‌స్ట్రీట్ గుత్తాధిపతుల పాలనకు వ్యతిరేకంగా దేశంలోని "పాపులర్ సోషలిస్టు పార్టీ" (కమ్యూనిస్టుపార్టీ) అన్ని ప్రజాతంత్రశక్తుల్ని సమీకరించ గల్గింది. కాస్ట్రో అధికారంలోకి వచ్చేంతవరకు కమ్యూనిస్టుపార్టీ, ఇతర ప్రజాతంత్ర పార్టీలు బాటిస్టా నియంతృత్వ పాలనవల్ల అజ్ఞాతవాసం గడపవలసి వచ్చింది. అయినప్పటికీ అనేక పెద్దపెద్ద కార్మిక సంఘాల్లో పార్టీ పని జరుగుతునే వుంది. [illegible] కల్గిందని చెప్పాలి. క్యూబా కమ్యూనిస్టుపార్టీ సభ్యత్వం 16 వేలుంటుంది. దేశంలోని ప్రజలందరి సహకారం వల్లనే బాటిస్టా పతనం సాధ్యమని ఈ పార్టీ నమ్మింది. అందుచేతనే 1957 ఆగస్టు నెలలో కమ్యూనిస్టుపార్టీ బాటిస్టా నియంతృత్వానికి వ్యతిరేకంగా దేశంలోని యావన్మంది ప్రతిపక్షాలంతా కలిసి ఐక్యసంఘటనగా ఏర్పడాలని పిలుపునిచ్చింది. బాటిస్టాసామ్రాజ్యవాద వ్యతిరేక శక్తులన్నింటి కలయిక కోసం ఇతర రాజకీయ పార్టీలన్నీ కలిసి వచ్చాయి. కాస్ట్రో నాయకత్వాన్ని కమ్యూనిస్టుపార్టీ బలపర్చింది. అయినప్పటికీ ప్రజల పూర్తిసహకారం లభ్యంగాని ఏ విజయం సాధ్యంకాదని కూడా పార్టీ భావిస్తూ వచ్చింది.

అదేవిధంగా ఇటీవల బాటిస్టా పతనానికిముందు దక్షిణ అమెరికన్ దేశాల కమ్యూనిస్టుపార్టీలన్నీ కలిసి క్యూబా ప్రజాతంత్ర ఉద్యమంపట్ల సానుభూతి ప్రకటిస్తూ ఒక సంయుక్త ప్రకటన చేశాయి.

'కారకాస్ సంధి'

1958 జనవరిలో "కారకాస్ సంధి" జరగడంతో క్యూబా ప్రజాతంత్ర ఉద్యమం కొత్తపుంతలు తొక్కింది. ఇది ఒక గద్దు దెబ్బ. బాటిస్టా పతనం కోసం కాస్ట్రో నాయకత్వాన్ని బలపరుస్తూ దేశంలోని 15 సంస్థలకు చెందిన ప్రతినిధులంతా కారకాస్‌లో సమావేశమై ఒక ఒడంబడిక కుదుర్చుకున్నారు. ఆవిధంగా క్యూబా ప్రజాతంత్రోద్యమానికి దేశంలోని అన్ని వర్గాల ప్రజల అండదండలు లభించాయి. ఇకను బాటిస్టా పదవీభ్రష్టుడైనాడు. ప్రధాన రాజకీయ ప్రతిపక్షాలన్నీ కలిసి కాస్ట్రో నాయకత్వంలో వుంచిన విశ్వాసాన్ని కాస్ట్రో [illegible] ఇదేవిధంగా వుంటాడనే సర్వత్రా భావింపబడుతోంది.

దక్షిణ అమెరికా భవిష్యత్తు

గత కొన్ని సంవత్సరాలుగా దక్షిణ అమెరికా దేశాల్లోని దేశభక్తియుత ప్రజాతంత్ర శక్తులు పెరిగి పెద్దదై మరింత బలాన్ని పుంజుకుంటున్నాయి. దక్షిణ అమెరికా ప్రజలు [illegible] దానికి అమెరికా సాధనాలుగా నిలబెట్టిన నియంతృత్వ ప్రభుత్వాలకు ప్రజలు భరతవాక్యం చెపుతున్నారు.

జాతీయ స్వాతంత్ర్యాన్ని అభిలషిస్తున్న దక్షిణ అమెరికా దేశాల ప్రజల హృదయాల్లో అగ్నిజ్వాలలు ఉద్భవిస్తున్నాయి. ప్రజాస్వామ్యంకోసం, అమెరికన్ సామ్రాజ్యవాదుల దోపిడీ వర్గాలకు, దోపిడీకి వ్యతిరేకంగా స్వేచ్ఛకోసం యీ దేశాల ప్రజలు పోరు సల్పుతున్నారు. అమెరికన్ దురాక్రమణ శక్తులను ఎక్కడికక్కడ ఓటమిపరుస్తారు. క్యూబా ప్రజల విజయం అమెరికన్ సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా దక్షిణ అమెరికా ప్రజల పోరాటానికి బ్రహ్మాండమైన పుష్టిని, ఉత్సాహాన్ని కల్గిస్తుంది. ఈ సందర్భంలో సోషలిస్టు దేశాల ప్రజలు శాంతి అభ్యుదయాల్ని కాంక్షిస్తున్న భారత మహాప్రజలు క్యూబా ప్రజల విజయాన్ని ఎంతగానో కొనియాడుతున్నారు.

సినిమా

సతీసుకన్య

ఈనెల 30వ తేదీ విడుదలకు వచ్చునని తెలుస్తోంది

జంబో

హిందీలో నిర్మింపబడిన గేవాకలర్ జంగిల్ చిత్రం తెలుగులోనికి డబ్బింగు చేయబడి ఫిబ్రవరి 6వ తేదీన విడుదల కావచ్చునని తెలుస్తోంది

వీరసింహ

సింహళపైసింగం అన్న తమిళ చిత్రం తెలుగులోనికి డబ్బింగు చేయబడింది. [illegible] చిత్రాన్ని నిర్మించిన నిర్మాతలే ఈ చిత్రాన్ని నిర్మించారు. ఈనెల 23వ తేదీ విడుదలవుతోంది.

అనగా అనగా ఒక రాజు

తమిళంలో యం జి రామచంద్రన్ చేత నిర్మింపబడి విజయవంతముగా నడుచుచున్న నాడోడిమన్నన్ తెలుగులోనికి డబ్బింగు చేయబడింది. ఈ చిత్రంలో గేవాకలర్ దృశ్యాలు ప్రత్యేక ఆకర్షణ

రాజామలయ సింహ

ఈ చిత్రం శ్రీరంగాచే నిర్మింపబడి సెన్సారు చేయబడి విడుదలకు సిద్ధంగా ఉంది. ఫిబ్రవరి నెలాఖరులో విడుదల కావచ్చును

రాజకుమారి థియేటర్

విజయవాడలో నిర్మించబడిన 14వ థియేటర్ ఈనెల 14వ తేదిన ప్రారంభించబడింది

విజయవాడలో, 15వ హాలు

శ్రీ పచ్చిపుల పాపయ్య నిర్మించుచున్న హాలుతో విజయవాడలో 15 హాలులు తయారవుతాయి. నిర్మాణంలో చాలాభాగం పూర్తి అయింది

నిర్మాణం పూర్తికావచ్చిన తెలుగు చిత్రాలు

వెంకటేశ్వర మహాత్మ్యం, జయభేరి, మాయింటి మహాలక్ష్మి, ఇల్లరికం

ఆంధ్రనటీనటులకు ఢిల్లీలో సన్మానం

న్యూఢిల్లీ, జనవరి 10

ఆంధ్రదేశంనుండి శ్రీ కె వెంకటేశ్వరరావు, శ్రీ సి రామమోహన్ రావు, శ్రీ కె ప్రసాదరావు, శ్రీ బత్తిన శ్రీరాం అనువారలు ప్రభుత్వ ఉపకారవేతనములపై సంగీత నాటక రంగస్థల ప్రయోజనము శిక్షణ పూర్తి చేసికొని ఆంధ్రదేశమునకు తిరిగి వెళ్ళిపోయే సందర్భంలో దక్షిణభారత నటీనట సమాఖ్య వారికి సన్మానం చేశారు. ఈసభకు సమాఖ్య అధ్యక్షులు కల్నల్ యమ్ కె రావు గారధ్యక్షత వహించారు

గవర్నరు సన్మానం ఖర్చులకు డబ్బివ్వని వర్తకునిపై దౌర్జన్యం

నిరసనగా గవర్నరు రాగానే జనగామ వర్తకులచే దుకాణాల మూసివేత

జనగామ, జనవరి 16

గవర్నరు శ్రీ భీమసేనసచార్ రాక సందర్భంలో ఖర్చులకని, అధికారులు ఒక వర్తకునిపై దౌర్జన్యంచేసి డబ్బు వసూలు చేసినందుకు నిరసనగా, జనగామ వర్తకులు, గవర్నరు బజారులో పోతున్నప్పుడు దుకాణాల తలుపులు మూసివేశారు

గవర్నరు వచ్చినప్పుడు వారి సన్మానానికైన ఖర్చులకు కావాలని సేల్స్‌టాక్స్ ఆఫీసరు, తహసీల్దారు, రెవిన్యూ ఇన్‌స్పెక్టరు వర్తకులనుండి నిర్బంధంగా వసూలు ప్రారంభించారు. ఈ సందర్భంలో వీరు శ్రీ చీల రాజయ్య అనే బట్టల వర్తకుని దుకాణంపై బడి "నీ వంతు రు 250/- లు ఇవ్వాల"ని నిర్బంధంగా అడిగారు. అందుకు ఆయన నిరాకరించినందువల్ల, దుకాణంలోని బట్టలన్నీ నడిబజారులో అందరకందరగా పారవేసి దౌర్జన్యంగా రు 250/- లు వసూలు చేశారు

ఇది చూస్తున్న పట్టణప్రజలు అక్కడ మూగి అధికారులను ఎంత [illegible] అధికారులు [illegible]

ఈ మహాకార్యం తరువాత జరిగిన ఈ అవమానానికి [illegible], ఎప్పుడూలేని [illegible] వర్తకులంతా ఆందోళన చేస్తున్నారు

ఈ దౌర్జన్యాన్ని పై అధికారులు వెంటనే విచారించి దీనికి కారకులైన వారిని శిక్షించాలని జనగామ, వరంగల్లు వర్తకులు కోరుతూ ప్రకటన చేశారు

జనగామ మున్సిపాలిటీ 'వితరణ'

జనగామ, జనవరి 16

కాంగ్రెసువారి పెత్తనంలో వున్న జనగామ మున్సిపల్ కౌన్సిల్, గవర్నర్ రాక సందర్భంలో జరుగవలసిన పటాటోపానికి 3 వేల రూపాయలు మంజూరు చేశారు. లోగడ వైద్య శాలలకు రు 216/- విరాళంగా ఇచ్చిన ఈ మున్సిపాలిటీ గవర్నరు సన్మానానికై ఇంత ఖర్చుపెట్టడం భావ్యమా అని అనేకమంది ప్రశ్నిస్తున్నారు

'దేశదారిద్ర్య నిర్మూలనలో యువజనులు ఐక్యకృషి చేయాలి': సత్తెనపల్లితాలూకా యువజన సదస్సులో ఉద్బోధ

పెదకూరపాడు, జనవరి 14

సత్తెనపల్లి తాలూకా యువజన సదస్సు ఈనెల 10,11,12 తేదీలలో పెదకూరపాడులో జరిగింది. సదస్సు సందర్భంలో ఆటలపోటీలు, వైజ్ఞానిక పోటీలు జరిగినవి. గ్రామంలోని వివిధ పార్టీల పెద్దలు కార్యక్రమం జయప్రద మయ్యేందుకు కృషిచేశారు

సదస్సు సందర్భంలో 11వ తేదీ రాత్రి జిల్లా కాంగ్రెస్ కమిటీ కార్యదర్శి నెలకుదిటి వెంకట్రామయ్యగారి అధ్యక్షతన బహిరంగసభ జరిగింది. శ్రీ బొల్లిముంత శివరామకృష్ణగారు ఉపన్యసించారు. అనంతరం నాటికలు, వ్యక్తిగానం, విచిత్ర వేషధారణలలో పోటీలు జరిగాయి

12వ తేదీ ఉదయం ప్రతినిధుల సమావేశం ప్రారంభమైంది. ప్రదేశ్ యువజన సమాఖ్య అధ్యక్షుడు శ్రీ జి వి నారాయణరావు గారు యువజనసంఘ పతాకాన్ని ప్రతిష్ఠించారు. ప్రదేశ్ యువజన సమాఖ్య ప్రధాన కార్యదర్శి శ్రీ పాసిరెడ్డి సత్యనారాయణ గారు ప్రారంభోపన్యాసం చేశారు

తరువాత సభాధ్యక్షులు శ్రీ నెలకుదిటి వెంకట్రామయ్యగారు ఉపన్యసిస్తూ యువజనులంతా ఐక్యంగా కృషి సాగించేందుకు ఈనాడు ముందుకు రావడం శుభసూచకమన్నారు.

"ఈనాడు మనం పోరాటం జరుపవలసింది దారిద్ర్యంమీద మాత్రమే. అందరి మాటమీదికి చెందిన ఈ యువజన సంఘంద్వారా ముందుకుపోవాలి. గ్రామస్థాయినుండి కూడా అభివృద్ధి సాగించేందుకు ఐక్యంగా కృషి చేయాలి. ఎవరి రాజకీయాలు వారు పక్కనపెట్టుకుని [illegible] ముఖ్యలక్ష్యాన్ని దృష్టిలో పెట్టుకొని పనిచేయటానికి ఆ రాజకీయాలు అడ్డురావు" అన్నారు

తరువాత శ్రీయుతులు ఎ వెంకటపతి, చిరుమామిళ్ళ శివయ్య, [illegible] వెంకటేశ్వరరావు, [illegible] గోపాలకృష్ణయ్యగార్లు ప్రసంగించారు. సదస్సు జయప్రదంకావాలని కోరుతూ స్వామి సీతారాం, శ్రీ అవుల గోపాలకృష్ణమూర్తి గారలు పంపిన సందేశాలు ఆహ్వానసంఘ కార్యదర్శి చదివారు

ఏప్రిల్ మాసంలో తాలూకా యువజనోత్సవాలను జరపాలని నిర్ణయం చేశారు

శ్రీయుతులు [illegible] పానకాలరావు అధ్యక్షులుగా, అత్లూరి శివరామకృష్ణ, కొల్లిపాటి నరసింహారావుగార్లు ఉపాధ్యక్షులుగా, చిక్కా సుబ్బారావు కార్యదర్శిగా, పిల్లలమర్రి వెంకటేశ్వర్లు, [illegible] సహాయ కార్యదర్శులుగా, కూనాటి [illegible]రావు, పాతూరి గోపయ్య, [illegible], పి వి నారాయణ, [illegible] కోటయ్య, [illegible] వెంకటేశ్వర్లు, బొట్ల వెంకట్రావు, [illegible] గోపేశ్వరరావు, ఇ అరుణ ఆంజనేయులుగార్లు కార్యవర్గ సభ్యులుగా కార్యవర్గాన్ని ఎన్నుకొన్నారు

12వ తేదీరాత్రి జరిగిన బహిరంగ సభకు శ్రీ దర్శి పానకాలరావు (తాలూకా యువజన సంఘాధ్యక్షులు) గారు అధ్యక్షత వహించారు

కాంగ్రెసు శాసనసభ్యులు శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డిగారు ఉపన్యసిస్తూ, మన ప్రభుత్వం చేస్తున్న ప్రణాళికలు జయప్రదంగా నిర్వహించుకోవాలంటే ముఖ్యంగా యువజనులు ఉత్సాహంతో కృషి చేయవలసి వుందన్నారు. ఎవరి రాజకీయపార్టీకి చెందినా, ఎవరికి ఎలాంటి రాజకీయాభిప్రాయాలున్నా ప్రణాళికను, అభివృద్ధి కార్యక్రమాలను జయప్రదం చేసేందుకు అంతా కలసి పనిచేయవలసిన అవసరం ఎంతైనా వుందన్నారు

తాలూకా రైతుసంఘ కార్యదర్శి శ్రీ మక్కపాటి మస్తానురావుగారు ఉపన్యసిస్తూ ఐక్యయువజనోద్యమావశ్యకతను వివరించారు

శాసనసభ్యులు శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్యగారు, దేశపునర్నిర్మాణ కార్యక్రమాలను జయప్రదం చేయడంలో యువజనుల పాత్రను గురించి ప్రసంగించారు

యువజన కాంగ్రెస్ ప్రముఖులు శ్రీ మొహిద్దీన్‌గారు కూడా ఉపన్యసించారు

అనంతరం ఆటలు వైజ్ఞానిక పోటీలలో గెలుపొందినవారికి శాసనసభ్యులు శ్రీ [illegible] స్వామి రెడ్డిగారు బహుమతులు పంచిపెట్టారు

ఈ సదస్సులో నాటకముందు గుంటూరు అరండల్‌పేట యువజనసంఘ ఆర్కెస్ట్రావారిచే సంగీత కాలక్షేపం జరిగింది. వారికి తాలూకా యువజన సంఘంవారు [illegible] బహూకరించారు

రేడియో

సోమవారం, జనవరి 19

విజయవాడ

ఉదయం 6 30 శుభోదయం, 6 41 భక్తిరంజని 7-0 వార్తలు, మధ్యాహ్నం 12-30 హైదరాబాద్ నుండి [illegible], 1-0 కార్మికులకు, 1 30 ఎమ్ ఎల్ వసంతకుమారి, 1 40 [illegible] 1 50 వార్తలు; 3-0 [illegible] సాయంత్రం 6 0 [illegible]; 6.15 గ్రామస్థులకు; 7-0 వార్తలు, 7 15 గ్రామస్థులకు, 7.30 హైదరాబాద్‌నుండి [illegible], 7.45 [illegible], 9.30 [illegible], 9 45 [illegible] 10 30 సమాప్తి

హైదరాబాద్ (బి)

ఉదయం 6.30 సుప్రభాత్, మధ్యాహ్నం 12 30 [illegible], 2.10 [illegible], 2.20 [illegible], 2.50 [illegible], సాయంత్రం 6-15 గ్రామస్థులకు, 7 0 వార్తలు 7-15 గ్రామస్థులకు, 7-30 [illegible], 9 15 [illegible], 9 30 వీణ, 10 30 సమాప్తి

బజారు ధరలు

విజయవాడ, జనవరి 17

[మధ్యాహ్నం గం 1 వరకు]

బంగారం ధరలు			
మేలిమి పౌను	116	12	0
మూర	116	4	0
నగలకు	75	4	0
వెండి 100 తులములు	192	0	0
తులము	2	0	0
ధాన్యం ధరలు కొత్తవి			
24 నంబరు	రు. 24	8	0
వంకసన్నాలు	23	8	0
12 నంబరు	21	4	0
అక్కుళ్లు	21	4	0
మసూరి	22	8	0
[illegible]	20	8	0
బియ్యం ధరలు కొత్తవి			
24 నంబరు	రు 56	0	0
వంకసన్నాలు	56	0	0
12 నంబరు	53	0	0
అక్కుళ్లు	51	0	0
మసూరి	51	0	0
[illegible]	50	0	0
ఇతరాల ధరలు			
మినుములు 240 కి	37	11	0
కందులు	53	0	0
పచ్చపెసలు 250	70	0	0
పచ్చపెసలు(పుట్టి) 68/-	61	0	0
సెనగలు (తెల్లవి)	66	0	0
సెనగలు (నలుపు)	55	8	0
ధనియాలు(60సేరులు)	30	0	0
ఉలవలు	35	0	0
ఆముదాలు	48	0	0
వంటనూనె (వేరుశనగ)	106	0	0
కొబ్బరికాయ [illegible]	40	4	0
బెల్లంపు ముక్కలు	18	0	0
బెల్లం [illegible] 4 4-0	5	8	0
మిర్చి ,, 18/-	24	0	0
పసుపు ,, 1-14-0	2	0	0
చింతపండు ,, 6-4-0	6	12	0
నువ్వులు ,,	53	8	0
వేరుశనగపప్పు 177 కి			
పత్తి [illegible]	60	6	0
[illegible]	61	8	0
[illegible]	16	18	0
కొబ్బరికాయలు 1000 కొత్త	202	0	0
సంచులు 100	99	0	0
[illegible]	91	8	0
కపుడు 2 వ పట్టు	10	0	0
కపుడు 3 వ పట్టు	11	8	0
ఆస్ట్రేలియా గోధుమలు	40	0	0
రష్యన్ గోధుమలు	64	0	0
కందిపప్పు	71	0	0
పెసరపప్పు	68	0	0
మైదా పెద్దకట్ట	62	0	0
,, చిన్నకట్ట	40	0	0

శ్రీ మాగుంట కోటారెడ్డి మృతికి సంతాపం

ఇందుకూరు, జనవరి 15

గ్రామ [illegible] 50 [illegible] శ్రీ మాగుంట కోటారెడ్డిగారు ఈనెల 11న మరణించారు. శ్రీ కోటారెడ్డి మరణానికి సాదర సంతాపం తెలియజేస్తూ ఇందుకూరు గ్రామ కమ్యూనిస్టు కమిటీ తీర్మానించింది.

ట్రేడ్ యూనియన్లుగా వ్యవసాయ కూలీసంఘాలు

సంఘటిత పరచాలని ఏ.ఐ.టి.యు సి. జనరల్ కౌన్సిలు తీర్మానం

బెంగుళూరు, జనవరి 16

వ్యవసాయ కూలీలను అఖిలభారత ట్రేడ్‌యూనియన్ కాంగ్రెసువక్షాన సమీకరించి వారిని కార్మిక సంఘాలలో సంఘటితపరచడానికి ఎ ఐ టి యు సి జనరల్‌కౌన్సిలు వారు అనుకూలత వెలిబుచ్చారు

నేటితో సమావేశం ముగిసింది. ఈ సమావేశ వివరాలను పత్రికలవారికి విడుదల చేశారు

ప్రధాన కార్యదర్శి నివేదికపై సభ్యులు చర్చజరిపిన సందర్భంలో వ్యవసాయ కూలీలను ట్రేడ్‌యూనియన్ కాంగ్రెసు సమీకరించాలని అభిప్రాయం వెలిబుచ్చారు.

ఐక్య కార్మికసంఘాల ఐక్యతను గురించి చర్చించారు. ఉద్యమ ఆశయాల సాధనకోసం ఐక్యత [illegible] కార్మికులలో [illegible] కార్మికసంఘాలున్నచోట పోటీసంఘాలు పెట్టడానికి ఐ ఎన్ టి యు సి నాయకులు ప్రయత్నిస్తూ కార్మికుల్లో చీలికలు తేవాలని చూస్తున్నారు

శ్రీ డాంగే ఈ పోటీలను గురించి మాట్లాడుతూ నైనిటాల్ మహాసభలో అంగీకరించిన సూత్రాలను [illegible] అమలుజరపవలసిన అవసరం వుందని చెప్పారు. ఈ దుస్థితి పరిష్కరించుటకోసం ఒక సమావేశం జరపవలసిందిగా ఆయన కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు

ప్రభుత్వ రీతులు వగైరాలను గురించి కౌన్సిలు చర్చించారు. అనేక పారిశ్రామిక కేంద్రాలలో ఈ [illegible] కార్మికుల [illegible] ప్రభుత్వాన్ని విమర్శించారు. ఈ ప్రభుత్వ [illegible] కార్మికుల [illegible] చాలా [illegible] ప్రభుత్వ కార్మికులకు కూడా [illegible] కోవలసి వస్తున్నది.

ఈ విషయంలో ప్రభుత్వం [illegible] కార్మికుల ప్రత్యక్షచర్యకు [illegible] కౌన్సిలు [illegible].

అమెరికా సహాయం లోగుట్టు

శ్రీ జి ఎల్ మెహతా వివరణ

మద్రాసు, జనవరి 16

అమెరికా భారతదేశానికి ఆర్థిక సహాయంచేస్తున్నదంటే, అందుకు విశేషంగా సోవియట్ ప్రధాని క్రుశ్చేవ్ కారణభూతుడని, కనుక ఈ విషయంలో క్రుశ్చేవ్‌ను కూడా భారతీయులు అభినందించాలని అమెరికాలోని మాజీ భారత రాయబారి శ్రీ జి ఎల్ మెహతా మద్రాసులోని వాణిజ్యకేంద్రం సభలో ప్రసంగిస్తూ చెప్పారు

అనిమాదేశాలకు ఆర్థికసహాయాన్ని అందజేయటంలో సోవియట్ ప్రధాని క్రుశ్చేవ్ చొరవ ప్రదర్శించటంతో, ఎక్కడ వెనుకబడిపోతామోనని అమెరికా కూడా ఆర్థిక సహాయం అందజేయటం ప్రారంభించినదని శ్రీ మెహతా వివరించారు అదీగాక, ప్రచ్ఛన్నయుద్ధం సాగుతూవుండటంవల్ల కూడా అమెరికా ఆర్థిక సహాయం భారతదేశానికి లభిస్తున్నదన్నారు

అందుచేత అమెరికా భారతదేశానికిస్తున్న ఆర్థిక సహాయంవెనుక రాజకీయోద్దేశాలున్నవని శ్రీ మెహతా పేర్కొన్నారు

అమెరికా పెట్టుబడులు భారతదేశానికి వచ్చే అవకాశం అంతగా లేదంటూ శ్రీ మెహతా అందుకు కారణాలను పేర్కొన్నారు

ఒకటి భారతదేశంలో పరిశ్రమలు పెట్టినచో భారతదేశంనుంచి ఇతర ప్రాంతాలకు ఎగుమతులు చేయగలరు. కాని అందువల్ల అమెరికా ఎగుమతులకు పోటీ వస్తుంది. ఇది అమెరికన్ పెట్టుబడిదారులకు ఇష్టంలేదు

రెండు భారతదేశంలో భవిష్యత్తులో పరిస్థితి ఎలా వుంటుందో అమెరికన్లు భయపడుతున్నారు

మూడు: భారతదేశాన్ని ఇప్పటికీ అమెరికన్లు దూరదేశంగానే పరిగణిస్తున్నారు. ఇందుకు కారణం పత్రికలలో భారతదేశంపై ప్రతికూల వ్రాతలే

నాలుగు భారతదేశంలో పరిశ్రమలు పెట్టి, పెద్దమొత్తం లాభాలు సంపాదించే పరిస్థితి వచ్చినప్పటికీ భారతదేశంలో పన్నుల భారం చాలా ఎక్కువగా వుంటుందని అమెరికన్లు భావిస్తున్నారని ఆయన అన్నారు

నంద్యాల, గజపతి నగరం ఉపఎన్నికలు

రెండుచోట్ల సరాసరి పోటీలే

హైదరాబాద్, జనవరి 16

కర్నూలుజిల్లా నంద్యాల నియోజకవర్గంనుండి ఆంధ్ర శాసనసభకు జరుగనున్న ఉపఎన్నికలో కాంగ్రెసు అభ్యర్థిగా శ్రీ జి. వెంకటరెడ్డి, స్వతంత్ర అభ్యర్థిగా శ్రీ [illegible] రెడ్డి పోటీచేస్తున్నారు. [illegible] నామినేషన్ దాఖలు చేసిన మరి నలుగురు అభ్యర్థులు ఉపసంహరించుకున్నారు

సోషలిస్టుపార్టీ సభ్యుడు శ్రీ [illegible] రెడ్డిగారు మరణించుటవలన ఈ స్థానం ఖాళీఅయింది.

విశాఖజిల్లా గజపతినగరం నియోజకవర్గంనుండి శాసనసభకు జరుగనున్న ఉపఎన్నికలో కూడా ఇద్దరు అభ్యర్థులే పోటీదార్లుగా మిగిలారు

మొత్తం అభ్యర్థులు [illegible] ఉపసంహరించుకొన్నందున ఇక యిప్పుడు కాంగ్రెసు అభ్యర్థిగా శ్రీ పి [illegible] నాయుడు, స్వతంత్ర అభ్యర్థిగా శ్రీ [illegible] సత్యనారాయణ [illegible] పోటీచేస్తున్నారు.

సోషలిస్టు పార్టీ సభ్యుడు శ్రీ [illegible] శాసనసభా సభ్యత్వానికి రాజీనామా చేసినందున ఈ ఉపఎన్నిక జరుగుతున్నది

పోలీసు నిబంధనావళికై కేరళలో కమిటీ

తిరువనంతపురం, జనవరి 16

కేరళలో నూతన పోలీసు నిబంధనావళిని రూపొందించడానికి ఉన్నతాధికారులతో కమిటీని వేస్తూ కేరళ ప్రభుత్వం [illegible] అందులో అనధికారులను [illegible] ప్రకటించింది

కమిటీకి సుప్రీమ్‌కోర్టు సీనియర్ అడ్వొకేట్, కలకత్తా హైకోర్టు మాజీ న్యాయమూర్తి అయిన శ్రీ యన్ సి చటర్జీ అధ్యక్షుడుగా వుంటారు

ఈ క్రిందివారు కమిటీసభ్యులుగా వుంటారు మద్రాసు న్యాయవాది శ్రీ మోహన్ కుమారమంగళం, అఖిలభారత రైల్వేమెన్స్ ఫెడరేషన్ కార్యదర్శి శ్రీ యస్ గురుస్వామి, [illegible] అసోసియేషన్ (కలకత్తా) కార్యదర్శి శ్రీ కృష్ణపిళ్ళై, కేరళ రాష్ట్ర పోలీసు ఇన్‌స్పెక్టర్ జనరల్ శ్రీ యమ్ [illegible]

బ్రిటిష్ ఆర్థికవేత్త జి. డి. హెచ్. కోల్ మరణం

లండన్ జనవరి 15

సుప్రసిద్ధ ఆర్థికశాస్త్రవేత్త, లేబరుపార్టీ సిద్ధాంతకర్త అయిన జి. డి. హెచ్. కోల్ తన 69వ యేట మరణించారు.

ఆహార ధాన్యాల టోకు వ్యాపార జాతీయకరణ పథకం

మద్రాసు, జనవరి 16

ఆహార ధాన్యాల టోకు వ్యాపారాన్ని ప్రభుత్వం స్వాధీనం చేసుకొనే పథకం ఈ నెలాఖరులోగా తయారు కాగలదని ప్రణాళికాసంఘ సభ్యుడు శ్రీ మన్నారాయణ్ ఇక్కడ వెల్లడించారు

విళంబినామ సంవత్సర
దాక్షిణాయన పుష్యమాసం
శుద్ధ నవమి ప 5-45
భరణి రా 2 30

శ్రీ డాంగేకు లక్షరూపాయల నిధి

షష్టిపూర్తి సందర్భంలో సమర్పించడానికి నిర్ణయం

బెంగుళూరు, జనవరి 16

అఖిల భారత ట్రేడ్‌యూనియన్ కాంగ్రెస్ స్థాపకుల్లో ఒకరైన శ్రీ డాంగేకు ఆయన షష్టిపూర్తి సందర్భంలో ఒక లక్షరూపాయల నిధిని సమర్పించాలని ప్రస్తుతం ఇక్కడ సమావేశమవుతున్న ఎ ఐ టి యు. సి జనరల్ కౌన్సిల్ నేడు నిశ్చయించింది

శ్రీ డాంగేకు 60 సంవత్సరాలు వచ్చే అక్టోబరుకు నిండుతాయి

ఈ లక్ష రూపాయలు ఎ ఐ టి యు సి కేంద్ర కార్యాలయ భవనం నిర్మాణానికి వినియోగించుతారు

లక్ష రూపాయల నిధిని వసూలు చేయడానికి ఉద్యుక్తం కావలసిందిగా అనుబంధ సంఘాలన్నింటికీ ఎ ఐ టి యు సి జనరల్ కౌన్సిల్ పిలుపు నిచ్చింది

కాంగ్రెసువాది ఇంట్లో సారా

విజయవాడలో 100 గ్యాలన్ల సారా పోలీసుల వశం

విజయవాడ, జనవరి 17

విజయవాడ బాబాజీ పేటలో కాంగ్రెసువాదిగా చలామణీ అవుతున్న శ్రీ ఎలగా నాగేశ్వరరావు ఇంటిపై పోలీసులు జనవరి 14వ తేదీ మధ్యాహ్నం 12 గంటలకు దాడి చేయగా 100 గ్యాలన్ల సారా పట్టుబడింది

కాని, పోలీసులు ఇంతవరకు శ్రీ నాగేశ్వరరావుపైన గాని, ఈ కేసుకు బాధ్యులైన ఆయన [illegible] పైనగాని కేసులు పెట్టలేదని తెలుస్తోంది

దొంగసారా వ్యాపారం సాగిస్తున్నవారిపై కట్టుదిట్టమైన చర్యలు తీసుకొని మద్యపాన నిషేధం అమలు జరిగేటట్లు చూడాలని పై అధికారులను కోరుతూ విజయవాడలోని 19వ వార్డు యువజన సంఘం కార్యదర్శి శ్రీ ఎస్ వి ఆచారిగారు ఒక ప్రకటన జారీచేశారు

ఆకస్మిక దాడుల నివారణ చర్చలు

అమెరికా కల్పించిన ప్రతిష్టంభన

వాషింగ్టన్, జనవరి 16

ఆకస్మిక దండయాత్రల నివారణ విషయమై జెనీవాలో తూర్పు, పశ్చిమ దేశాల ప్రతినిధులమధ్య జరుగుతూన్న సంప్రదింపులలో అమెరికా ప్రభుత్వం ప్రతిష్టంభన తెచ్చిపెట్టింది

నవంబరు పదవ తేదీన ప్రారంభమయిన ఈ సంప్రదింపులు డిసెంబరు 18 నుండి ఆగిపోయాయి

సంప్రదింపులను ఈ నెల 15 సోమవారం నుండి తిరిగి ప్రారంభించాలని [illegible] దేశాలన్నిటికి సోవియట్ ఒక సూచన చేసింది

సంప్రదింపులకు అంగీకృత ప్రాతిపదిక ముందుగా ఏర్పడాలనీ, అది లేకుండా సంప్రదింపులను తిరిగి ప్రారంభించడం నిరర్థకమని అమెరికా ప్రభుత్వం జవాబు పంపింది

ఇదే ధోరణిలో పశ్చిమ దేశాలన్నీ కూడా సోవియట్‌కు జవాబు పంపాయని ఈ దినవార్త

అణువిద్యుచ్ఛక్తికి చిన్న సాధనం

వాషింగ్టన్, జనవరి 16

అణువిద్యుచ్ఛక్తిని ఉత్పత్తి చేసేందుకు ఒక చిన్న సాధనాన్ని అమెరికావారు తయారు చేశారు. ఈ విషయాన్ని అమెరికా అధ్యక్ష కార్యాలయంవారు నేడు ప్రకటించారు. ఇది చాల ముఖ్య విషయమని పేర్కొన్నారు. అమెరికా ప్రయోగించే ఉపగ్రహాలలో ఏడాదిదాకా కావలసిన విద్యుచ్ఛక్తిని ఈ పరికరం ఉత్పత్తి చేయగలదన్నారు

* * *

కృత్రిమ [illegible] విద్యుత్ ఎక్కువ మొత్తం [illegible] శ్రీమన్నారాయణ [illegible] న్నారు

విజయవాడ పరిస్థితి

అశాంతి పరిస్థితులకు అధికార్లదే బాధ్యత

పలువురు శాసనసభ్యుల, ప్రజాసంస్థల ప్రతినిధుల హెచ్చరిక

విజయవాడ, జనవరి 16

రిక్షాకార్మికసమ్మె శాంతియుత పరిష్కారానికి బదులు విజయవాడ పట్టణంలో అధికారులు తీవ్రనిర్బంధకాండకు దిగారనీ, ఇందువలన జరిగే భీభత్సానికి, అశాంతిపరిస్థితులకు ప్రభుత్వమే బాధ్యత వహించవలసి ఉంటుందనీ నేడు పలువురు శాసనసభ్యులు, ప్రజాసంస్థల ప్రతినిధులు ప్రకటనలు గావించారు

శాసనమండలి సోషలిస్టుపార్టీ సభ్యుడు శ్రీ గుత్తా రామారావుగారు తన ప్రకటనలో ప్రభుత్వ నిర్బంధ విధానాన్ని తీవ్రంగా ఖండిస్తూ 14వ తేదీ అర్ధరాత్రి చేసిన అరెస్టులను, 144 సెక్షన్ ప్రయోగాన్ని ఖండించారు. సిటీ [illegible] కలెక్టరు, డి ఎస్ పి మొదలైన అధికారులు రిక్షా యజమానుల వద్దకు వెళ్ళి, పోటీ కార్మికులచే రిక్షాలు నడిపించడానికి యత్నించడాన్ని ఖండించారు. శాంతియుతంగా పికెటింగ్ చేసినవారిపై లాఠీఛార్జి, బాష్పవాయువు ప్రయోగించడం మహా దారుణమనీ, ఇది సోషలిస్టు తరహా సమాజనిర్మాణానికి పునాదులు వేయదని కూడా అధికారంలో ఉన్న కాంగ్రెస్‌నాయకులు తెలుసుకోవాలని హెచ్చరించారు

ఇంకా యిట్టి దౌర్జన్యవిధానాన్ని కొనసాగించజూస్తున్న అధికారుల చర్యలను ప్రభుత్వం వెంటనే తొలగించుకొని, 144వ సెక్షను ఉపసంహరించవలెనని, అరెస్టు చేసిన వారిని విడుదల చేయించి, రిక్షా కార్మికుల వివాదాన్ని పరిష్కరించాలని కోరారు. [illegible] విజయవాడ పట్టణంలో జరిగే భీభత్సానికి, అశాంతి పరిస్థితులకు ప్రభుత్వమే బాధ్యత వహించవలసి యుంటుందని హెచ్చరించారు

శాసనసభ్యులు శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వరరావు, ఆంధ్రప్రదేశ్ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ కార్యదర్శి శ్రీ [illegible] సత్యనారాయణగార్లు లాఠీఛార్జి, బాష్పవాయు ప్రయోగాలపై ఒక ప్రకటన చేస్తూ కలెక్టరు, డి ఎస్ పి గారలు పోటీ కార్మికులను పోలీసువద్దకు యివ్వడం ద్వారా పరిస్థితులను విషమింపజేశారని విమర్శించారు. శాంతియుతంగా పికెటింగు చేస్తున్న కార్మికులపై చుట్టుపట్ల ప్రజలపై, బాష్పవాయువు, లాఠీలు, ప్రయోగించి, పడిపోయిన వారిని సాయుధ పోలీసులచే అతి క్రూరంగా కొట్టించడం గర్హనీయమని అన్నారు. పట్టణమంతా పోలీసులు అర్భాటం చేస్తూ సామాన్య ప్రజలను, రోడ్డు వెంబడి పోయేవారినిసైతం విచ్చలవిడిగా కొట్టించుకున్నారనీ, ఇందువలన పట్టణమంతటా భీభత్సవాతావరణం ఏర్పడిందనీ తెలియజేశారు. ప్రభుత్వం వెంటనే జోక్యం కల్గించుకొని, 144 వ సెక్షన్ ఉపసంహరింపచేయాలనీ, అరెస్టుచేసిన వారిని విడుదల చేసి, వివాదాన్ని పరిష్కరించాలని కోరారు

సుదర్శన్ కంపెనీ కార్మిక సంఘాధ్యక్షులు శ్రీ [illegible], ఆంధ్రా సిమెంటు కంపెనీ ఎంప్లాయీస్ యూనియన్ సహాయ కార్యదర్శి శ్రీ మండవ శివరామకృష్ణారావుగార్లుకూడా ఇదే విధంగా ప్రకటనలు చేశారు

రాజీప్రయత్నాలకు పుర ప్రముఖులు పూనుకోవాలి

విజయవాడలోని న్యాయవాదులు, డాక్టర్లు, వర్తక వాణిజ్య సంఘాలు ఇతర రాజకీయవాదులు రిక్షా కార్మికసమ్మె వివాదంలో రాజీకి యత్నించాలని పట్టణ ప్రజాపార్టీ ప్రముఖుడు శ్రీ మొసలి వెంకటేశ్వరరావుగారు ఒక ప్రకటన చేశారు

రిక్షా యజమానులు, డైరెక్టు 2 4-1 రేటును అంగీకరించాలనీ, ఇద్దరు మనుష్యులను తీసుకొని పోవడానికి పూర్వంవలె ప్రభుత్వం అనుమతించాలనీ, రిక్షాలసంఖ్యను [illegible] లైసెన్సులు ప్రభుత్వం యిచ్చేటట్లు కోరాలనీ, నిర్బంధంలో వుంచిన నాయకులను విడుదల చేయాలనీ, కార్మికులు వెంటనే సమ్మె ఎత్తివేసుకోవాలనీ ఆయన సూచనలు చేశారు

కార్మికులను రెచ్చగొట్టవద్దు

విజయవాడలో లాఠీఛార్జి, బాష్పవాయు ప్రయోగాన్ని ఖండిస్తూ, ఇటువంటి తీవ్ర నిర్బంధ విధానంద్వారా కార్మికులను రెచ్చగొట్టవద్దనీ, వారి న్యాయమైన కోర్కెలను యజమానులచే అంగీకరింపచేయాలనీ, సమ్మె వివాదాన్ని శాంతియుతంగా పరిష్కరించాలనీ గుడివాడ పట్టణ ట్రేడ్‌యూనియన్ కౌన్సిల్ కార్యదర్శి శ్రీ అల్లాడ వెంకటేశ్వరరావుగారు విజ్ఞప్తి చేశారు

మధ్యవర్తి తీర్పు సమస్య ఎందుకు త్రోసిపుచ్చారు?

విజయవాడ ట్రేడ్‌యూనియన్ కౌన్సిల్ అధ్యక్షులు, సిమెంటు కార్మిక సంఘనాయకులు అయిన శ్రీ ఎస్ వి సుబ్బరాజుగారు ఒక ప్రకటనచేస్తూ ప్రజల యిబ్బందులను దృష్టిలో పెట్టుకొని రిక్షా కార్మికులు కలెక్టరు మధ్యవర్తిత్వానికి ఒప్పుకుంటే యజమానులు ఒప్పుకోకుండా తిరస్కరించారనీ, ఇటువంటి పరిస్థితుల్లో ప్రభుత్వాధికారులు తమంతటతామే పూనుకొని ఉభయపక్షాల ప్రతినిధులను సమావేశపరచి వివాద పరిష్కారం చేయడానికి బదులు, యజమానుల పక్షం వహించడం అన్యాయమనీ అన్నారు. పైపెచ్చు నేడు లాఠీఛార్జి, బాష్పవాయు ప్రయోగం చేయడం పరిస్థితులను మరింత విషమస్థితికి తీసుకువెళ్ళడమే కాగలదనీ, అందుచేత ఇప్పటికైనా ప్రభుత్వం జోక్యం చేసుకొని శాంతియుత పరిష్కారానికి పూనుకోవాలని కోరారు. 144వ సెక్షన్ ఉపసంహరించి, అరెస్టు చేసిన నాయకులను విడుదల చేయాలని కోరారు.

నాగార్జున కాలువ నిర్మాణంలో 15 మందికి గాయాలు

విజయపురి, జనవరి 16

నాగార్జునసాగర్ కుడికాలువకు సంబంధించిన "ఎ దర్ టన్నెల్" (సొరంగం) పైన భూమి ఈ నెల 12న కాంక్రీటు వేస్తుండగా "[illegible]" విరిగిపడి కూలిపోయింది. ఒక జూనియర్ యింజనీరు, యిద్దరు మేస్త్రీలతో సహా 15 మందికి గాయాలు తగిలినవి. అందరికీ మాచర్ల ఆసుపత్రి డాక్టరు చికిత్స చేస్తున్నారు

ప్రమాదం జరిగిన సమయాన డివిజనల్ ఎగ్జిక్యూటివ్ యింజనీరు, అసిస్టెంటు యింజనీరు కూడా అక్కడనే వున్నారు. ఈ ప్రమాదం [illegible] నిర్లక్ష్యంవల్లనే జరిగిందనీ, వారు తగిన జాగ్రత్తలు తీసుకోలేదనీ అనుకొంటున్నారు. జూనియర్ యింజనీరుకు బలంగా గాయాలు తగిలినవి

ఈ పని కంట్రాక్టు చేసినవారు శ్రీ బొగ్గవరపు [illegible]

దేశపటంలో కాశ్మీర్ స్థానం

ఇరాన వైఖరి వివరణ

ఇరాను, జనవరి 16

ఇరాను ప్రచురించిన ఒక ప్రపంచ పటంలో కాశ్మీర్‌ను భారతదేశ భాగంగా చూపని విషయం గురించి, ఈ వేళ యిక్కడ జరిగిన ఒక పత్రికాగోష్ఠిలో భారతీయ విలేఖరి ఒకరు ప్రశ్నించారు

ఇరాను కార్యదర్శి [illegible], అతని సమాచారోద్యోగి ఆంగ్లంలో జవాబుచెబుతూ, ఆ పటంలో కాశ్మీర్‌ని ఇటు భారతదేశ భాగంగాని అటు పాకిస్తాన్ భాగంగాని చూపకుండా [illegible] చిత్రించడం జరిగిందని తెలిపారు. ఇరాను వివాదగ్రస్తంగా వున్న ప్రాంతాల విషయంలో అనుసరించే పద్ధతి ఇదే అని వివరించారు. భద్రతా సమితి విధానాన్ని అనుసరించడం తప్ప ఈ విషయంలో కర్తవ్యాంతరం ఏమీ లేదని ఆయన అన్నారు

ఆల్జీరియా సమస్యపై డిగోల్‌కి సర్వాధికారాలు

పారిస్, జనవరి 16

ఆల్జీరియా భవిష్యత్తును తేల్చడం విషయంలో డిగోల్‌కి సర్వాధికారాలను యిస్తూ ఫ్రెంచి శాసనసభ ఈ రోజు ప్రతిపాదనను ఆమోదించింది. ఈ ప్రతిపాదన 453 - 56 ఓట్లతో నెగ్గింది

పోలీస్ ఇనస్పెక్టర్ జనరల్‌కు ప్రతిపక్షసభ్యుల నిరసన

హోంశాఖామంత్రికికూడా వినతిపత్రం

హైదరాబాద్, జనవరి 16

విజయవాడ కార్మికనాయకులను, కమ్యూనిస్టు నాయకులను అర్ధరాత్రివేళ వారి వారి యిళ్ళలో ఉండగా అరెస్టు చేసినందుకు నిరసన తెల్పుతూ వారిని వెంటనే విడుదల చేయాలని కోరుతూ ఆంధ్ర శాసనసభ ప్రతిపక్షసభ్యులు శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు శ్రీ వై ఈశ్వరరెడ్డిగార్లు నేడిక్కడ పోలీసు ఇన్‌స్పెక్టర్ జనరల్‌ను కలుసుకొని ఒక మెమొరాండం సమర్పించారు

మెమొరాండానికి ఇన్‌స్పెక్టర్ జనరల్ సమాధానం యిస్తూ తాము విషయాన్ని సానుభూతితో పరిశీలిస్తామని తెలియజేశారు. ప్రతిపక్ష సభ్యులు, రిక్షా కార్మికుల న్యాయమైన కోర్కెలను కూడా తెలియజేశారు. నెలరోజులుగా సాగుతున్న సమ్మె విషయంలో వెంటనే జోక్యం కల్గించుకొని వివాద పరిష్కారానికి సహాయపడవలసిందిగా వారు కోరారు (వి వి)

తెనాలి ప్రెస్ కార్మిక సంఘం ప్రకటన

తెనాలి, జనవరి 13

విజయవాడ రిక్షా కార్మికులపై ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాన్ని ఖండిస్తూ తెనాలి ప్రెస్ కార్మిక సంఘంవారొక తీర్మానం చేశారు. అరెస్టుచేసిన కార్మిక నాయకులను వెంటనే విడుదల చేయాలనీ, ఎట్టి విలంబన లేకుండా సమ్మెను పరిష్కారం చేయాలని ప్రభుత్వాన్ని ఆ తీర్మానంలో కోరారు

రిక్షాసమ్మెకు పాలసరఫరా సంఘం సానుభూతి

అమలాపురం, జనవరి 14

విజయవాడ పుర ప్రముఖులు జిల్లా కలెక్టరు, కార్మిక నాయకులు సమ్మెను పరిష్కరించడానికి [illegible] రిక్షా యజమానులు అవలంబిస్తున్న మొండి వైఖరిని నిరసిస్తూ అమలాపురం పాలసరఫరాదార్ల యూనియన్ సర్వసభ్య సమావేశంలో తీర్మానించారు. సమావేశానికి శ్రీ [illegible] కొండయ్యగారు అధ్యక్షత వహించారు

రిక్షా కార్మికుల సమ్మెకు విరాళంగా సుమారు పది రూపాయలు పంపారు

* * *

ఉత్తర వియత్నాం విద్యాశాఖ ఉపమంత్రి మనదేశంలో నలంద, బెనారస్ మున్నగు క్షేత్రాలు సందర్శిస్తున్నారు

ఆదిలాబాదులో రెవెన్యూ మంత్రిముందు రైతులప్రదర్శన

వాణిజ్య పంటల పన్నుకు రెండేళ్లవరకు రెమిషన్ ఇవ్వాలని విజ్ఞప్తి

హైదరాబాదు, జనవరి 15

ఆంధ్ర రెవెన్యూమంత్రి శ్రీ కళా వెంకటరావు, ఇరిగేషన్ మంత్రి నరసింగరావుగార్లు మొన్న 12వ తేదీన ఆదిలాబాద్ వెళ్ళినప్పుడు 50 గ్రామాలకు చెందిన వందలాది రైతులు ప్రదర్శనం చేశారు

జిల్లా కిసాన్‌సభ అధ్యక్షుడు శ్రీ రామకృష్ణ శాస్త్రి నాయకత్వాన ఒక రాయబారవర్గం వారు మంత్రి వెంకటరావుగారిని కలుసుకొని ఆయనకు ఒక విజ్ఞాపనపత్రం సమర్పించారు. వాణిజ్యపంటలపై ప్రత్యేక పన్నువిధింపునకు రెండేళ్ళవరకు రెమిషన్ ఇవ్వాలనీ, ప్రభుత్వ భూములనుంచి [illegible], కౌలుదార్లను [illegible] తొలగించాలని కోరారు

ఆతర్వాత శాసనసభ్యుడు శ్రీ [illegible] అధ్యక్షతను పెద్ద బహిరంగసభ జరిగింది

ఆదిలాబాదు నగర కమ్యూనిస్టు కమిటీ [illegible] మంత్రులకు జరిగిన పౌర సన్మాన సభను బహిష్కరించారు

కృత్రిమ సూర్యుడు

మాస్కో, జనవరి 15

[illegible] సోవియట్ శాస్త్రజ్ఞులు భూమికి 13, 18 మైళ్ళ ఎత్తున ఒక కృత్రిమ సూర్యుని [illegible]. ఆ [illegible] మాస్కో [illegible] సోవియట్ శాస్త్రవేత్త ప్రొఫెసర్ జార్జి బాబాట్ కారకుడని 'టాస్' వార్తాసంస్థ ప్రకటించింది

"21వ శతాబ్దం వార్తలు — చిత్రాలు" అని తాను వ్రాసిన పుస్తకంలో ఆయన ఈ విషయం పేర్కొన్నారు ఈ విషయాన్ని ఆయన ఇలా వివరించారు.

మాస్కో నగరానికి [illegible] విద్యుచ్ఛక్తి ఉత్పత్తికి పెద్ద పెద్ద [illegible] కిరణాలను ప్రసరింపజేస్తే, ఆ కిరణాలు మాస్కో నగరంపై కొంత ఎత్తున వాతావరణం [illegible] (మాలిక్యూల్స్‌ని) [illegible] ప్రకాశింపజేస్తాయి ఆ విధంగా కృత్రిమ సూర్యుడు ఏర్పడగలడు

భూమిపైన తీగలు [illegible] ఏలాంటి [illegible] విద్యుచ్ఛక్తిని [illegible] 15, 20 సంవత్సరాల్లో సోవియటుయూనియన్‌లో ఈ [illegible] అని ఆయన అన్నారు. [illegible] విద్యుచ్ఛక్తి [illegible]

సినీ యువకుల సాంస్కృతి కోత్సవాలు

హైదరాబాదు, జనవరి 16

సినిమాలలో చేరాలనే ఉత్సాహంగల యువజనుల [illegible] తరపున ఈ నెల 9వ తేదీనుంచి 11వ తేదీ వరకు గాంధీ భవనంలో సాంస్కృతిక ఉత్సవాలు జరిగాయి. ఆ ఉత్సవాల్లో నాటికలు, నృత్యాలు, పాటలు, కవితాగోష్ఠి జరిగాయి. శ్రీ [illegible] అధ్యక్షతను శ్రీ [illegible] గారు ఈ ఉత్సవాలను ప్రారంభించారు. ఉత్సవాలలో పాల్గొని ఉత్తమంగా నటించినవారికి బహుమతులు పంచిపెట్టారు (వి వి)

లోకమాన్య తిలక్ కథ [illegible] కేంద్ర ప్రభుత్వం ఉత్తర్వు చేసింది

ఆరోగ్యమే మహాభాగ్యం

మీరు [illegible] బాధపడనేలా? సౌఖ్యముగా, ఆనందముగా ఉత్సాహముగా కాంతివంతముగా వుండి ఆనందమయ జీవితమును పొందదలచినచో ఫల, పుష్ప, రసములతోను మూలికాసారములతోను తయారైన "వర్చిటాల్" నక సీసాను వాడండి సీసా ఖరీదు రు 5 75 మాత్రమే నూటికి నూరుపాళ్ళు గ్యారంటీ అని ప్రపంచ ఖ్యాతి నొందియున్నది

ఇండియన్ మెడిసన్ హౌస్,
ఫోన్: 618 విజయవాడ—2

జాతీయతకు దేశభక్తికి ప్రజాస్వామ్యానికి ప్రతిబింబాలు నవభారత్ ప్రచురణలు అచ్చులోవున్నాయి కొన్ని మచ్చుతునకలు ఇదిగో: కాపీలు రిజర్వుచేసుకోండి.

బాలసాహిత్యం

1 మన చరిత్ర
2 దాదాభాయ్ నౌరోజీ
3 బాలగంగాధర తిలక్
4 చిత్తరంజన్‌దాస్
5 లాలా లజపతిరాయ్
6 కస్తూరిబాయి గాంధి
7 ఆజాద్ హింద్ ఫౌజ్
8 సర్దార్ భగవత్సింగ్
9 చంద్రశేఖర ఆజాద్
10 జవహర్‌లాల్ నెహ్రూ
11 బాబూ రాజేంద్ర ప్రసాద్

వివరములకు ప్రతులకు

నవభారత్ ప్రచురణలు
ఆంధ్రా ప్రింటర్స్ బకింగ్‌హాంపేట విజయవాడ 2

క్యాలెండర్ ఉచితం

వెజిటబుల్ సోప్‌వర్క్స్, కాలికట్

వారు తమ పేరొందిన టాయిలెట్ సబ్బులకు క్యాలెండర్ బహుమతుల స్కీమును ప్రకటిస్తున్నారు క్వీన్ ఆఫ్ టాయిలెట్ సబ్బుల, మలబార్ గ్లోరీ సబ్బులగల ప్రతి క్యాలెండర్ సెట్‌కు ఆకర్షణీయమైన ఒక క్యాలెండర్ ఉచితము

అన్ని షాపులలో దొరకును

ప్రజాసహకారం పొందని ప్రణాళికలు జయప్రదంకావు

ఎర్రుపాలెం సభలో శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు ప్రసంగం

ఎర్రుపాలెం, జనవరి 16

"ప్రభుత్వం ప్రణాళికా రచనలోకాని, ప్రణాళికను అమలుజరపడంలోకాని ప్రజల, ప్రతిపక్షాల సహకారం తీసుకోవడంలేదు. కాబట్టే ప్రణాళికలు జయప్రదం కావడంలేదని," కమ్యూనిస్టు నాయకులూ శాసనసభ్యులూ అయిన శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు నేడిక్కడ బహిరంగసభలో అన్నారు.

సభ ఈనెల 11వ తేదీన శ్రీ శెట్టి నరసింహారావు అధ్యక్షతన జరిగింది. సభకు 4 వేలమంది ప్రజలు వచ్చారు.

శ్రీ వెంకటేశ్వర్లు ఇంకా ఇలా అన్నారు:

ప్రభుత్వం ప్రణాళికలు తయారుచేస్తుంది. కాని వాటికి ప్రజల సహకారము తీసుకో నిరాకరించుచున్నది. పనులు తొందరలో చేస్తారు. దీనివల్ల మంత్రివర్గ సభ్యులు అధికారులా [illegible] దటం, ప్లానులు తలక్రిందులుకాగా ప్రజల సమస్యలు సమస్యలుగా మిగిలిపోవటం జరుగుతున్నది.

"మొదటిపంచవర్ష ప్రణాళికలోఆహారంలో స్వయంసమృద్ధి చేస్తామన్నారు. రెండవ పంచవర్ష ప్రణాళికలో కూడా [illegible] ఎక్కడ చూచినా ఆహారకొరతే, ఎక్కడ చూచినా ధాన్యపు ధరలు పెరగటంతో [illegible] దొరకక ప్రజలు ఇబ్బందిపడుతున్నారు.

దీనికి కారణము ఏమిటి? ప్రణాళికా విజయానికి ప్రజలసహకారం, సహాయం తీసుకొనక తాము పట్టిన కుందేలుకు మూడేకాళ్ళు అంటూ వుండటంవల్లే మన ప్రణాళికలు విజయవంతం కావటంలేదు.

రెండవ ప్రణాళికలో కోతలు పడుతున్నాయి. ఈ ప్రణాళికలో కూడా ప్రజల సమస్యలు పూర్తి అయ్యే సూచనలు కనపడవు. ఇట్టి పరిస్థితిలో మూడవ ప్రణాళిక [illegible] వాగ్దానము చేయుచున్నారు.

భూసంస్కరణలు

లోగడ తెలంగాణా ప్రజానీకం తమ రక్తం చిందించి సాధించుకున్న భూములను కూడా వదులుకో [illegible] తెలంగాణాలో 3600 ఎకరాలు గరిష్ట పరిమితిగా నిర్ణయిస్తే దానిని మార్చి 72 వేల రూపాయల ఆదాయంవచ్చే భూమిని గరిష్ట పరిమితిగా నిర్ణయిస్తున్నారు. దీనివల్ల భూములు పంచుటానికి ఒక సెంటుకూడా మిగలదు. ఎ.ఐ.సి.సి. భూసంస్కరణలు గూర్చి తీర్మానిస్తుంది కాని ఇది ఆచరణలో అందని మామిడిపండుగా తయారైంది. ఆంధ్రప్రదేశ్ ఏర్పడితే తెలంగాణలో వున్న అధిక పన్నులు తగ్గుతవని ఆశించాము. కాని ప్రభుత్వం [illegible] ఎక్కువ పన్నులు వేస్తున్నారు. [illegible] తెలంగాణాలో కొద్దికాటి [illegible] ఇస్తూ [illegible] ఈ విధంగా అభివృద్ధి నిరోధకంగా మన ప్రభుత్వం వ్యవహరిస్తూవుంది.

కాబట్టి ప్రజాస్వామ్యవాదులు అంతా ఈ విధానాలకు వ్యతిరేకంగా పోరాడాలి."

ఈ సభలో అధికారులా కమ్యూనిస్టు నాయకులు శ్రీ [illegible] గారు, [illegible] శ్రీ సి. ఎ. [illegible] గారు, [illegible] అధ్యక్షులు శ్రీ [illegible] గారు ప్రసంగించారు.

సభానంతరం గార్లబాలాకళ దళంవారు వివిధ సాంస్కృతిక ప్రదర్శనలు ఇచ్చారు. బుర్రకథా [illegible], పలనాటియుద్ధం బుర్రకథ చెప్పారు.

కమ్యూనిస్టు పార్టీ కార్యకర్తలపై దాడి

జనగామ తాలూకా అశ్వరావుపల్లిలోని దుర్ఘటన

అశ్వరావుపల్లి, జనవరి 16

వరంగల్లుజిల్లా జనగామ తాలూకా అశ్వరావుపల్లి గ్రామములో కమ్యూనిస్టుపార్టీ కార్యకర్త శ్రీ జి. నారాయణ రెడ్డిపై ఈ నెల 11వ తేదీ కొంతమంది గూండాలు కర్రలతో దాడిచేశారు. ఈ గూండాదళానికి [illegible] నర్సింహారెడ్డి, [illegible] వెంకట రెడ్డి మొదలగువారు నాయకత్వం వహించారు. మొత్తం కొంతమంది నారాయణరెడ్డిని వదలకుండా పట్టుకొని [illegible] కర్రలతో తీవ్రంగా కొట్టారు. అతని చేతి గడియారం కూడా లాక్కున్నారు.

ఈ ప్రాంతాన్ని తమ గుప్పెట్లో పెట్టుకో ప్రయత్నిస్తున్న శ్రీయుతులు మచ్చ పహాడ్ నర్సింహారెడ్డి, జగన్మోహన్ రావు మొదలగు పెత్తందార్లు ఈ పని చేయించినట్లు తెలుస్తోంది.

శ్రీ నారాయణరెడ్డికి వెన్నుపై, తలపై, చేతులపై బలమైన దెబ్బలు తగిలాయి.

సభలు సమావేశాలు

నల్లగొండజిల్లా జనగామ తాలూకా యువజన సంఘ కార్యవర్గ సమావేశం ఈనెల 17వ తేదీ సాయంత్రం 7 గంటలకు జనగామ పట్టణ కార్యాలయంలో జరుగుతుంది.

◆ ◆ ◆

ఖమ్మం ప్రథమ ప్రాంతీయ పార్టీ మహాసభ ఈనెల 22వ తేదీనుండి 25 వరకు ఖమ్మందగ్గర కందులాపురంలో జరుగును. మహాసభకు ఆంధ్రప్రదేశ్ కమ్యూనిస్టుపార్టీ కార్యదర్శి శ్రీ చండ్ర రాజేశ్వరరావుగారు, ఆంధ్రప్రదేశ్ కమ్యూనిస్టుపార్టీ కార్యవర్గసభ్యుడు శ్రీ యెల్లమంద రెడ్డిగారు హాజరౌతారు.

కావున ప్రతినిధులందరు 22వ తేదీ రాత్రికే కందులాపురం చేరుకోవలెను.

◆ ◆ ◆

మధిర తాలూకా కమ్యూనిస్టు కౌన్సిలు సమావేశం ఈనెల 20వ తేదీ మధ్యాహ్నం 12 గం॥ నుండి పెద్దమండవలో జరుగుతుంది. రాష్ట్రపార్టీ నాయకులు శ్రీ బద్దులూరి చంద్రశేఖర రావుగారు ఇందులో పాల్గొంటారు.

◆ ◆ ◆

విజయవాడ తాలూకా కమ్యూనిస్టు కౌన్సిలు సమావేశం ఈనెల 19,20 తేదీలలో తెన్నేరు గ్రామంలో జరుగుతుంది. 19వ తేదీ మధ్యాహ్నం 2 గంటలకు కౌన్సిలు సమావేశం ప్రారంభించబడుతుంది. 17వ తేదీ మధ్యాహ్నం గం. 2లు నుండి తాలూకా కార్యవర్గ సమావేశం తెన్నేరులోనే జరుగుతుంది.

◆ ◆ ◆

తెనాలితాలూకా కమ్యూనిస్టు కౌన్సిల్ సమావేశం జనవరి 19వ తేదీ మధ్యాహ్నం 12 గంటలనుండి తెనాలిలో జరుగును.

*

తణుకు తాలూకా వ్యవసాయ కార్మిక సంఘ కమిటీ సమావేశం జనవరి 20వ తేదీ తణుకు ఆఫీసులో 20-1-59వ తేదీ 11 గంటలకు జరుగును.

* * *

[illegible] తాలూకా వ్యవసాయ కార్మిక సంఘ కార్యవర్గ సమావేశము జనవరి 22వ తేదీ ఉదయం 8 గంటలకు [illegible] ప్రారంభమవుతుంది.

[illegible]పల్లి, జనవరి 16

రామన్నపేట తాలూకా [illegible]పల్లి గ్రామంలో 61 మంది వ్యవసాయ కార్మిక సంఘంలో సభ్యులు చేరారు. ఈనెల 6వ తేదీన బహిరంగ సమావేశమై 9 మందితో గ్రామ కమిటీని ఎన్నుకొన్నారు. దీనికి శ్రీ రాం చంద్రమౌళి అధ్యక్షుడు, శ్రీ చంద్రగిరి [illegible] కార్యదర్శి.

అయినవోలు 'దొర' ఆగడాలు

వరంగల్లు, జనవరి 16

తన బంధువులైన మంత్రి శ్రీ జె. వి. నరసింగరావు, వరంగల్లుజిల్లా కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ హనుమంతరావుగార్ల అండవున్న దనే ధీమాతో, వరంగల్లు తాలూకా అయినవోలు గ్రామం 'దొర' శ్రీ వెంకటేశ్వరరావుగారు, తనకు లొంగిరాని ప్రజలను విపరీతంగా హింసిస్తున్నారు.

ఇటీవల [illegible] కులస్థుడైన బక్కెం ఎల్లయ్యను దొంగతనం నేరారోపణ చేసి నేరం ఆరోపించి పదుమూడు కాళ్లు కట్టి యింట్లో నుంచి లాక్కెళ్ళి స్పృహతప్పేటట్లుగా కొట్టారు. ఆ దెబ్బలకు మనిషి పడిపోగా కండ్లలో కారంపోసి నానా హింసలు పెట్టారు. తర్వాత అతనే [illegible] పోయుకున్నాడనే నేరం పోలీసులతో పెట్టిస్తున్నారు. ఈ గ్రామంలో వీరి దౌర్జన్యానికి అంతులేదు. వీరివల్ల ప్రజల ధన, మాన ప్రాణాలకు రక్షణ లేకుండాపోయింది. ఇదివరకు ప్రజలు ఎన్నోసార్లు వీరిపై అధికార్లవద్ద అర్జీలు పెట్టుకున్నా ఎవరూ విచారించిన పాపానపోలేదు.

ఆహ్వానితులకు, అభిమానులకు

ఇంతకుముందు మీకు తెలియజేసినట్లుగా *18-1-1959*న విజయవాడ జైహింద్ టాకీస్‌లో 'అత్తా ఒకింటికోడలే' చిత్రం శతదినోత్సవ కార్యక్రమం విజయవాడలో *144* సెక్షన్ అమలులో నున్నందున అధికారులు అనుమతించనందున రద్దుపర్చడమైనదని తెలియజేయుటకు విచారించుచున్నాము

ఇట్లు
పూర్ణా ఎక్సర్ప్ ప్రయివేట్ లిమిటెడ్
జైహింద్ టాకీస్
అనుపమ ఫిలింస్


జనవరి
30
విడుదల!
వెంకటేశ్వర ప్రొడక్షన్స్ వారి
సతీసుకన్య
పరమ సాధ్వీమణి పవిత్ర పుణ్యగాధ.
మాటలు, పాటలు శ్రీరామ్‌చంద్
సంగీతం ఘంటసాల కళ కోటి
దర్శకుడు,
చంద్రమోహన్.
అసోసియేట్ N R శర్మ
నేగిటివ్ రైట్సు
శ్రీకృష్ణా పిక్చర్సు
FLOODLIGHT
డిస్ట్రిబ్యూటర్స్. ఆంధ్ర శ్రీకృష్ణా • సీడెడ్ భాస్కర్ • నైజాం మహేశ్వరీ
HARIBABU



కథ-మాటలు
పినిశెట్టి

పాటలు, పద్యాలు
ఆరుద్ర

సంగీతం
పెండ్యాల

ఛాయాగ్రహణం
లక్ష్మణ్‌గోరే

కళ
చలం

సౌండ్ — రామచంద్రరావు
జె. సూర్యనారాయణ
సెట్టింగ్స్-లైటింగ్ .. పి. వి. కోటేశ్వరరావు
సెట్టింగ్సు .. గణపతి - వి. బంగయ్య
నృత్యం .. వేణుగోపాల్
మేకప్ .. నాగేశ్వరరావు - భద్రయ్య
నరసింహులు
దుస్తులు .. గాంధి
అలంకరణ — ఎస్. రామారావు
స్టిల్సు — కె. వెంకటేశ్వరరావు
ఎడిటర్ — సి. హెచ్. వెంకటేశ్వరరావు
సంయుక్త దర్శకుడు .. బి. సత్యం
సహాయ దర్శకులు .. మాస్టర్ బి. బి. బాపయ్య
మూర్తి — బరంపురం కాల్లిడి
ప్రొడక్షన్ నిర్వాహణ — బి. సత్యం - ఓ. వి. రావు
కె. బలరామయ్య
స్టూడియోస్ .. ప్రకాష్ - వాహిని

సంపాదకవర్గం: [illegible] (అధ్యక్షులు), శ్రీ [illegible] రాజగోపాలరావు ఏటుకూరు బలరామమూర్తి; విశాలాంధ్ర విజ్ఞాన సమితి తరఫున ఎడిటర్ ప్రింటర్ అండ్ పబ్లిషర్, శ్రీ [illegible] రాజగోపాలరావు [illegible]